# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 1,మార్చి, 2023 | 16 పేజీలు


## స్వచ్ఛ భారత్‌లో మరోసారి తెలంగాణ నెంబర్ వన్



16లో..



# ఊరూరా.. వైద్యం

- గ్రామీణ ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు
- పల్లె దవాఖానాల ఏర్పాటుకు చర్యలు
- పక్కా భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలు, వ్యాపిస్తున్న రోగాలను గుర్తించిన ప్రభుత్వం గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇప్పటికే కొన్ని గ్రామాలలో పల్లె దవాఖా నాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం ప్రారంభించారు. గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసేందుకు ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చింది. పక్కా భవనాలు కూడా నిర్మించేందుకు ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. ఒక్కొక్క పక్కా భవనానికి రూ.20 లక్షలు మంజూరు చేయాలని నిర్ణయించి కొన్ని పల్లె దవాఖానాలకు పక్కా భవ నాలు నిర్మించేందుకు నిధులు కూడా మంజూరు చేసింది. ఒక్కొక్క దవాఖానాకు 250 గజాల స్థలాన్ని కేటాయించారు. పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల సహకారంతో స్థలాలను ఎంపిక చేసి వైద్య ఆరో గ్య శాఖకు అప్పగించారు. దీంతో దవాఖానాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

2లో...

## భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్
# జెండా ఎగరేయాలి



2 లో..

- దొరగడిలో గడ్డి తినేందుకు పార్టీ ఫిరాయించాడు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 500 గ్యాస్ సిలిండర్
- ఇళ్లు కట్టుకునే పేదలకు 2 లక్షల సాయం
- టీపీసీసీ అద్యక్షుడు రేవంత్‌రెడ్డి

భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్ జండాను ఎగురవేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోరారు. జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వైఖరి పట్ల తీవ్రంగా దుయ్యబట్టారు. ఎంతో మంది మంది త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కోతుల గుంపు చేరి దోచుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలిపించిన ఇక్కడి ఎమ్మెల్యే దొరగడిలో గడ్డి తీనేందుకు పార్టీ ఫిరాయించాడని ఆరోపించారు.

## రేవంత్ రెడ్డి సభపై కోడిగుడ్ల దాడి

భూపాలపల్లిరూరల్, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన రేవంత్‌రెడ్డి సభలో కోడిగుడ్లతో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు కోడిగుడ్లను విసిరారు.



దాడిలో గాయపడ్డ ఎస్ఐ శ్రీనివాస్



16లో..

# కోట్ల నిధులు.. అసంపూర్తి పనులు!



2 లో..

- రెండేండ్లుగా పూర్తి కాని పనులు
- మేడారంలో నత్తనడకన భవనం పనులు
- తాడ్వాయిలో అసంపూర్తిగా డైనింగ్ హాల్ పనులు
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు
- కోట్ల నిధులు దుబార చేయడమేనా..?

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు అధికారులు వచ్చినప్పుడేల్లా భోజనాలు సమకూర్చేందుకు రెండు రకాలుగా భవనాలను నిర్మిస్తున్నాయి. తాడ్వాయి మండల కేంద్రంలో రూ.1.1కోట్లతో డైనింగ్‌హాల్‌ను మంజూరు చేశారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి పనులు నత్తనడకన చేస్తున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి



16లో..

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే నూరేళ్లు జీవించగలుగుతారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. నేటికీ ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యాన్ని కోరుకుంటూ పది కాలాల పాటు జీవించాలనుకుంటారు. ప్రభుత్వాలు కూడా ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వైద్య ఆరోగ్య రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతుంది. ప్రజలంతా ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే దేశం కూడా సంపూర్ణమైన ఆరోగ్య దేశంగా గుర్తించబడుతుంది. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన వైద్య ఆరోగ్య సేవలు నేడు గ్రామాలకు సైతం విస్తరించాయి. ఎలాంటి జబ్బులు వచ్చినా గ్రామాల నుండి వైద ్యం నిమిత్తం పట్టణాలు, నగరాలకు వెళ్లి నానా ఇబ్బందులు పడ్డారు. ఆర్థికంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు. రోజు రోజుకు జనాభా పెరుగుతుంది. అందుకు అనుగుణంగా అవసరాలు కూడా పెరుగుతున్నాయి. కొత్త కొత్త జబ్బులు వసు ్తన్నాయి. ప్రజల ఆహారపు అలవాట్లు కూడా మారుతుండడంతో జనం వివిధ జబ్బులకు గురవుతున్నారు. వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రుల పాలవుతున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వైద్య సేవలు అందుబాటులో లేక ఎంతో మంది నరకయాతన అనుభవించారు. ఈ నేపథ్యంలో పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలు, వ్యాపిస్తున్న రోగాలను గుర్తించిన ప్రభుత్వం గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇప్పటికే కొన్ని గ్రామాలలో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం ప్రారంభించారు. ప్రతి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పిహెచ్‌సిలు) ఉన్నాయి. అంతే కాకుండా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు కూడా ఉన్నాయి. గ్రామ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చింది. పక్కా భవనాలు కూడా నిర్మించేందుకు ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. ఒక్కొక్క పక్కా భవనానికి రూ.20 లక్షలు మంజూరు చేయాలని నిర్ణయించి కొన్ని పల్లె దవాఖానాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు కూడా మంజూరు చేసింది. ఒక్కొక్క దవాఖానాకు 250 గజాల స్థలాన్ని కేటాయించారు. పంచాయితీరాజ్, రెవిన్యూ శాఖల సహకారంతో స్థలాలను ఎంపిక చేసి వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు. దీంతో దవాఖానాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే నమూనాతో ఆధునిక హంగులతో నూతన సాంకేతికతతో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు భాద్యతలు చేపట్టినప్పటి నుండి సదరు శాఖలో వినూత్న కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టారు. గ్రామీణ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశ్యంతో పల్లె దవాఖానాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వీటిల్లో ఎంఎల్‌హెచ్‌పి వైద్యులు, స్టాఫ్ నర్సులను నియమించారు. దవాఖానాలకు స్వంత భవనాల నిర్మాణ పనుల భాద్యత పంచాయితీరాజ్ శాఖకు అప్పగించింది. కొన్ని భవనాలు పూర్తి కాగా మరికొన్ని భవనాలు నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయి. ఒక హాల్, రెండు గదులు, స్టోర్ రూమ్స్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పిస్తూ భవనాలను నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో బస్తీ దవాఖానాలు విజయవంతం కావడంతో పల్లె దవాఖానాలను కూడా ప్రారంభించారు. ఆరోగ్య తెలంగాణ దిశగా రాష్ట్రం అడుగులు వేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసి ప్రాథమిక స్థాయిలోనే వ్యాధి నిర్ధారణ చేసి చికిత ్సలు అందించేందుకు ప్రభుత్వం పల్లె దవాఖానాల ప్రారంభానికి ముందుకు వచ్చింది. డాక్టర్లు, సిబ్బంది నియామకం కూడా ప్రభుత్వం చేపడుతుంది. దీంతో నాణ్యమైన సేవలు గ్రామీణ ప్రజలకు అందనున్నాయి. పల్లె దవాఖానాల్లో అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షల శాంపిల్స్ సేకరించి వాటిని డయాగ్నస్టిక్స్‌కు పంపుతారు. వ్యాధి నిర్ధారణ ఫలితాలను బట్టి డాక్టర్లు అవసరమైన చికిత్సలు అందిస్తారు. వ్యాధి తీవ్రతను బట్టి అవసరమనుకుంటే కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు. ఇక నుండి ప్రజలు వైద్య సేవల నిమిత్తం పట్టణాలకు వెళ్లకుండా పల్లె దవాఖానాలకు వెళ్లి చికిత్సలు చేయించుకునే అవకాశం కలిగింది. ఏది ఏమైనప్పటికీ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇది ఒక మంచి అవకాశంగా పేర్కొనవచ్చు.

## కోట్ల నిధులు.. అసంపూర్తి పనులు!

(మొదటి పేజీ తరువాయి..)

భవన నిర్మాణం కోసం ఉపయోగించే ఇసుక, నాణ్యమైనది వాడకుండా నాసిరకం ఇసుకను వాడుతున్నారు. అంతేకాకుండా భవన నిర్మాణ పనులు ఆరునెలల కాలవ్యవధిలోనే పూర్తి కావాల్సి ఉంది. సంబంధిత శాఖ అదికారులు ఏనాడు కూడా పనులను పరిశీలించిన దాఖలాలు లేవని ఆరోపణలు వస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన కాంట్రాక్టర్ పనుల వద్ద ఉండకుండా అప్పుడప్పుడు వస్తూ గుమస్తాలతోనే పనులను చేపిస్తున్నారు. దీంతో పనులు ముందుకు సాగకుండా ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. దీని వలన అధికారులు సమావేశాలు నిర్వహిస్తున్నారు. కానీ ఆయా శాఖలకు చెందిన అధికారులకు భోజనాలు సమకూర్చేందుకు ఈ భవనం లేకపోవడంతో ప్రైవేటుగా భోజనాలు సమకూర్చాల్సి వస్తుందంటున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మేడారంలో ఐటిడిఏ కార్యాలయం ఎదుట గత మహాజాతర సందర్భంగా రూ.1.1కోట్లను వెచ్చించి విఐపీ అధికారుల కోసమని, భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. ఆ భవనం పనులు పూర్తి కాక ముందే ఈ సారి మినీ సందర్భంగా మరో కోటి రూపాయలు వెచ్చించి ఆ భవనంపైనే మరో భవనాన్ని నిర్మిస్తున్నారు. కానీ ఈ రెండు భవనాల పనులకు రూ.2.5 కోట్లను ప్రభుత్వం మంజూరు చేయగా అధికారుల నిర్లక్ష్యం వలన పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఐటిడిఏలోని ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఈఈ పర్యవేక్షణలో పనులను పరిశీలించాల్సి ఉంది. ఏనాడు కూడా ఆ ఉన్నత అధికారి పనులను పరిశీలించిన దాఖలాలు లేవంటున్నారు. కోట్ల నిధులను దుబార చేయడమేనా అనే ఆరోపణలు వస్తున్నాయి.



# భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్ జండా ఎగరేయాలి





(మొదటి పేజీ తరువాయి..)

మీ అభిమానాన్ని తాకట్టు పెట్టిన పార్టీ పిరాయించిన సన్నాసులకు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. వంద మందిని తీసుకొచ్చి మా సభపై దాడి చేయిస్తావా, దమ్ముంటే నువ్వు రా బిడ్డా, ఎవరినో పంపించి వేషాలు వేస్తున్నావా అని ఘాటుగా విమర్శించారు. నేను అనుకుంటే నీ థియేటర్ కాదు నీ ఇల్లు కూడా ఉండదని, రెండు పార్టీలు ఒకే రోజు సభ పెట్టకూడదని యాత్రకు విరామం ఇవ్వగా అవారా గాళ్లు దాడులు చేస్తే పోలీసులు అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారని, ఎస్పీ ఎమ్మెల్యే చుట్టమని ఇల్లా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని, ఇళ్లు లేని పేదలకు రూ 5 లక్షల సాయం చేస్తామని ప్రకటించారు. మరో సారి తెలంగాణ ప్రజలు మోసపోయేందుకు సిద్దంగా లేరని, రెండు సార్లు అవకాశం ఇచ్చి తెలంగాణ ప్రజలు ఎంతో నష్టపోయారని అన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూలాంటి వారు దేశ స్వాతంత్ర్యం కోసం పదేళ్లు జైల్లో ఉన్నారని, ఇందిరాగాంధీ దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించగా, విచ్ఛిన్నకర శక్తుల చేతులో రాజీవ్‌గాంధీకి ప్రాణాలు కోల్పోయారన్నారు. తెలంగాణలోని నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రంను సోనియాగాంధీ ఇచ్చిందని గుర్తు చేశారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు 3 ఎకరాల భూమి, మైనార్టీ, గిరిజనులకు రిజర్వేషన్లు, పోడు భూములకు పట్టాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, లక్ష ఎకరాలకు సాగునీరు వంటి అనేక వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసిఆర్ 9 ఏళ్లలో మిగులు బడ్జెట్ కలిగిన తెలంగాణ రాష్ట్రంను అప్పుల తెలంగాణగా మార్చి వేశారని ధ్వజమెత్తారు. మూడో సారి అధికారం ఇస్తే తెలంగాణ రాష్ట్రంను తాకట్టుపెడతారని, అబద్దాల కోరు, కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని రేవంత్‌రెడ్డి ప్రజలను ఈ సందర్భంగా కోరారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే మరో మారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఇటివల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బలహీన వర్గాల సంక్షేమానికి కేవలం 6 వేల కోట్లు మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో ఏ దళితుడికైనా మేలు జరిగిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో రేషన్ షాపులలో 9 వస్తువులు పంపిణీ చేయగా బిఆర్‌ఎస్ పాలనలో రేషన్ షాపులు కాస్తా బియ్యం షాపులుగా మారాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో భూపాలపల్లి, మంథని ప్రాంతాలకు చెందిన అనేక మంది రైతులు భూములు కోల్పోయారని, చాలా మందికి నష్టపరిహారం అందలేదని, నీరు రాని ప్రాజెక్టులను చూసి మనం ఎందుకు గర్వపడాలని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలోని ఒక్క ఎకరానికి నీరు రావటం లేదని, ఈ ప్రాంతంలో కాంగ్రెస్ కు అన్యాయం చేసిన వారికి దేవుడు బుద్ధి చెబుతారని అన్నారు. పోలీస్ మిత్రులు ఒక్క పార్టీకి మాత్రమే కొమ్ము కాయరాదని సూచించారు. అనంతరం మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క మాట్లాడుతూ ఇటివల భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కేటిఆర్ సభలో జై కాంగ్రెస్ అని నినదించిన గడ్డ ఇది, భూపాలపల్లి అంటే భూపోరాటాలకు అడ్డా అని అన్నారు. భూపాలపల్లి జిల్లాలోని భూ కబ్జాకోరులను గ్రామాల్లోకి రాకుండా తరిమికొట్లాని, అన్యాయం జరిగిన చోట కాంగ్రెస్ కార్యకర్తలు నిలదీయాలని కోరారు. పేదల భూములను గుంజుకుంటున్న బిఆర్‌ఎస్ నాయకులకు బుద్ధిచెప్పాలని, ఇది ప్రజా ప్రభుత్వం కాదని రాబందుల ప్రభుత్వం అని సీతక్క అన్నారు. సభకు అద్యక్షత వహించిన భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సభ నిర్వీర్యం చేయటం కోసం స్థానిక ఎమ్మెల్యే కుటిల ప్రయత్నాలు చేశారని, ఇందుకు ఇప్పుడు జరిగిన దాడి నిదర్శనమని అన్నారు. రేవంత్‌రెడ్డికి చెందిన ప్లేక్సీలను ఏర్పాటు చేస్తామని, బిఆర్‌ఎస్ ప్లేక్సీలను తొలగించాలని సంబందిత అధికారులను కోరగా తీయక పోగా కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టాలని చూస్తున్నారని, ఒక్క కార్యకర్తపై దాడి జరిగితే 100 మందిపై తరిమికొడతామని హెచ్చరించారు. మున్సిపల్ కమీషనర్, కొంత మంది పోలీసులు ఎమ్మెల్యేకు ఏజంట్‌లుగా పని చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి దనసరి సీతక్క, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎంపి సిరిసిల్ల రాజయ్య, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అంజన్‌కుమార్ యాదవ్,ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి బి జనక్ ప్రసాద్, డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, పీసీసీ మెంబర్ చల్లూరి మధు, ఐఎన్‌టియుసి కేంద్ర, బ్రాంచీ కమిటీ నాయకులు ధర్మపురి, పసునూటి రాజేందర్, జోగ బుచ్చయ్య, రఘుపతిరెడ్డి, బి.మదుకర్‌రెడ్డి, హుస్సేన్, కుడుదుల శంకర్, వేణుగోపాల్, లక్ష్మినారాయణ, క్రిష్ణ, గట్టురాజు, బండి శ్రీనివాస్, కోంరయ్య, కాంగ్రెస్ నాయకులు బుర్ర కోంరయ్య, రాంనేని రవీందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, రూరల్ అద్యక్షుడు సుంకరిరాంచంద్రయ్య, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్, ఎస్టీ సెల్ జిల్లా అద్యక్షుడు సమ్మయ్య నాయక్, నాయకులు మహేష్, అంబాల శ్రీనివాస్, ఆకుల మహేందర్, పిప్పాల రాజేందర్, రజనీకాంత్, తోట రంజిత్, పృధ్వీ, చరణ్, ఉప్పుగల్ల కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సభపై కోడిగుడ్ల దాడి

(మొదటి పేజీ తరువాయి..)

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన సభలో మాట్లాడుతున్న సమయంలో సమీపం నుండి కొంత మంది కోడిగుడ్లను విసరగా ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిగా రాళ్లను పక్కన గల ఊర్వశీ టాకీస్ వైపు విసరగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఒక్క సారిగా ఈ సంఘటన జరగటం సభకు కొంత సేపు అంతరాయం ఏర్పడింది. అంతే కాకుండా పరస్పర దాడుల సమయంలో కాటారం ఎస్ఐ శ్రీనివాస్ తలకు గాయం అయింది. పోలీసులు రంగప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. రేవంత్‌రెడ్డి సభలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పరస్పరం దాడులకు దిగటం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.



# ఉత్సాహంగా సాగుతున్న మహిళా క్రీడా పోటీలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలో చేపట్టిన మహిళా క్రీడోత్సవ పోటీలు ఎంతో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మార్చి8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో నర్సంపేట ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో చేపట్టిన పోటీలకు మహిళల నుండి విశేష స్పందన లభిస్తుంది. రెండో రోజు చేపట్టిన కబడ్డీ పోటీలు అద్యాంతం ఉత్సాహంగా కొనసాగాయి. ఏపిఎం ముక్కరి ఈశ్వరయ్య, సమన్వయంతో పోటీలు కొనసాగుతున్నాయి. ఇందుకు వివిధ గ్రామాల నుండి మహిళలు తరలివచ్చారు.

మహిళలకు భోజన సదుపాయం : కాగా క్రీడా పోటీలకు వస్తున్న మహిళల కోసం నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. త్రాగునీటితో పాటు మహిళలకు భోజన సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. టిఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, యువనాయకుడు కృష్ణ చైతన్య జడ్పికోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, సీనియర్ నాయకులు ఎడ్ల మల్లయ్య, అశోక్‌రెడ్డి, వాకిటి విక్రమ్ తదితరులు వారికి తమవంతు సహకారం అందిస్తున్నారు. అలాగే సాయంత్రం కాగా పీఈటీలు నర్సింహరాములు, సుధాకర్, విక్రమ్, రవీందర్, కమళ, మాధవిలు, వ్యవహరిస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

### మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 28ప్రభాతవార్త :

భార్య మృతికి మనస్థాపం చెందిన భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. సీఐ రాఘవేందరన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డివిజన్‌కేంద్రానికి చెందిన తాటిరాజు (40) రైల్వే కీ మెన్‌గా పనిచేస్తున్నాడు. రాజు భార్యజ్యోతి అనారోగ్య కారణాలతో ఐదునెలల క్రితం మృతిచెందింది. కాగా, రాజు రెండునెలల క్రితం రెండోపెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్య మృతిని జీర్ణించుకోలేక ఆమెనే తలుచుకుంటూ మనస్థాపం చెందిన రాజు సోమవారం సాయంత్రం ఎవరికి చెప్పకుండా ఇంటినుంచి వెళ్లిపోయి శ్మశానవాటికలో తన భార్య సమాధి పక్కన పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడి విగతజీవిగా మంగళవారం ఉదయం కనిపించడం జరిగిందని సీఐ తెలిపారు. రాజు తల్లి రాజ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడు రాజుకు మొదటి భార్య కుమారుడు, రెండో భార్య ఉన్నారు.

## ఉద్యోగికి పదవి విమరణ తప్పనిసరి

నల్లబెల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని నల్లబెల్లి మండల తహసీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలోని చైన్ మేయిన్ పీసర ముత్తయ్య మంగళవారం పదవీ విరమణ పొందడంతో వీడ్కోలు సమావేశాన్ని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ప్రజల పట్ల అందుబాటులో ఉండి తమ సేవలను పారదర్శకంగా అందిస్తే వారిని ప్రజలు గుర్తు పెట్టుకుంటారని ఆమె పేర్కొన్నారు. మండల కార్యాలయంలో పనిచేసిన ముత్తయ్య మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో మమేకమై తలలో నలికల ఉండే వాడని అందరితో కలిమిడిగా ఉండటం ఆయనకు ఉన్న మంచి లక్షణమన్నారు. ప్రతి ఉద్యోగికి పరవీ విరమణ తప్పనిసరి గట్టమని ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం ముత్తయ్య లక్ష్మీ దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ రాజేష్‌కన్నా, సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ సలీమ్‌పాషా, సిబ్బంది, వీఆర్ఏలు, రేషన్ డీలర్లు వివిధ సంఘాల నాయకులు, ముత్తయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నిక

నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని నాయిబ్రాహ్మణ సేవా సంఘం పూర్తి కమిటీ మంగళవారం నగర పంచాయతీ ఆవరణంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇటీవల మండల అధ్యక్షునిగా జరిగిన ఎన్నికల్లో మొగిళిచర్ల సందీప్‌పై నర్సంపేట మండల అధ్యక్షునిగా గొలనకొండ రవి విజయం సాధించింది విదీతమే అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు బైరి రంగయ్య, ప్రధాన కార్యదర్శి మొగిళిచర్ల రవీందర్, ఉపాధ్యక్షులు జిల్లెల శ్రీనివాస్, వల్లాజి సురేష్‌కుమార్, సూత్రపు సాంబయ్య, కోశాధికారి ఎడ్ల ప్రభాకర్, సహాయ కార్యదర్శి వంగపల్లి రాజు, కమిటీ సభ్యులుగా మురారి మల్లయ్య, సూత్రపు సుధాకర్, వల్లాజి మోహన్, సంతపూరి రవి, దిడిగెల రవి, మురహరి క్రాంతి, బైరి కృష్ణ, శ్రీరాములు ఏకాంబ్రం, మురారి నరేష్, చెన్న రమేష్, మురహరి వెంకటేశ్వర్లు, వేముల బిక్షపతి విద్యమారి శ్రీనులు ఎన్నికయ్యారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పట్టణంలోని టైలర్స్ డేను ఆ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. మున్సిపాలిటి కాంప్లెక్స్ ఆవరణంలో గౌరవ అధ్యక్షులు పైతర్ వెంకటేష్, రామగిరి రవీందర్ టైలర్స్‌డేను ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ బట్టను అందంగా మలిచి మీ అందాన్ని పెంచేవాడు నీ ఆత్మగౌరవాన్ని కాపాడే వాడు టైలర్ అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమానికి టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల శ్రీను, ఉపాధ్యక్షులు ఓదెల రవీందర్, కార్యదర్శి న్యాతని నరేష్, కోశాధికారి రామగిరి రవి, గంగారపు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుపై విచారణ చేపట్టిన ఎంపీవో

ఖానాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బురావుపేట గ్రామంలో జడ్పిహెచ్ఎస్ స్కూల్‌కు మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా విడుదలైన నిధులతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మించుటకు పాఠశాల ప్రహరి గోడకు అనుకొని ఉన్న డబ్బా దుకాణాలు అడ్డుగా వస్తున్నాయని సెలువు దినాలలో కొందరు పాఠశాల ప్రహరి గోడ చిన్నదిగా ఉండటంతో గ్రామస్తులు గోడలపై ఎక్కి కూర్చోవడం, పాఠశాలలోకి ప్రవేశించి తలుపులు కిటికీలు విరగ్గొడుతున్నారని ప్రహరి గోడ ఎత్తుగా కట్టుకొనుటకు అడ్డుగా ఉన్న డబ్బాలు, దుఖాణాలు తొలగించాలని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఎర్రబెల్లి లచ్చయ్య ప్రజావాణిలో వరంగల్ జిల్లా కలెక్టర్ గోపికి ఫిర్యాదు చేయగా స్పందించిన కలెక్టర్ మండల పంచాయతీ అధికారి రవిని విచారణ చేయాలని ఆదేశాలు జారి చేయడంతో బాదితులకు నోటీసులు జారి చేసి స్థానిక సర్పంచ్ కాసం ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఫిర్యాదు దాడులు ఎస్ఎంసీ చైర్మన్ ఎర్రబెల్లి లచ్చయ్య ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా మండల పంచాయతీ అధికారి బాదితులతో విచారణ జరిపి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని వెంటనే పాఠశాల ప్రహరి గోడ నిర్మించుటకు అడ్డుగా ఉన్న దుకాణ డబ్బులను తొలగించాలని కోరారు. అందుకు స్పందించిన బాదితులు రానున్న ఐదు రోజుల్లో పాఠశాల ప్రహరి గోడ నిర్మించుటకు అడ్డుగా ఉన్న ఉన్న దుకాణాలు తొలగిస్తామని లికిత పూర్వకంగా రాసి ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి రజిత తెలిపారు. ఇట్టి విచారణలో బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు వెంకటరామనర్సయ్య, కోఆప్షన్ మెంబర్ పగడాల రామనర్సింహారెడ్డి, వార్డు మెంబర్ ఓర్సు ఏకాంత్, గట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ చేతుల మీదుగా స్విమ్మర్‌రాజుకు సన్మానం

ఖానాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సీటి ఆర్మ్‌రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజుకు 26, 27 ఫిబ్రవరి 2023న డాక్టర్ మంగళసేన్ ఆడిటోరియం కర్నాల్, హర్యానా రాష్ట్రంలో నేషనల్ ఇంటిగ్రేటెడ్ పోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్ అండళ్ యాక్టివిస్ట్స్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ అండ్ అవార్డు సెర్మనీలో అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం పురస్కరించుకొని 75వ అజాదికా అమృత్ మహోత్సవం సందర్భంగా ఆగస్టు నెల నుండి డిసెంబర్ నెల వరకు తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా నుండి తలసేమియా చిన్నరుల కోసం ఎక్కువ రక్తదాన శిబిరాలను నిర్వహించేందుకు గాను అదేవిధంగా యువతకు రక్తదానంపై అవగాహన కల్పించనందుకు గాను హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ చేతుల మీదుగా నేషనల్ రక్తదాన్ అవార్డు 2023 అందించారు. ఈ కార్యక్రమంలో నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థికసాయం

జఫర్‌గడ్, ఫిబ్రవరి 28ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మంపేట గ్రామానికిచెందిన చెన్నూరి అయోధ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గ్రామసర్పంచ్ మంద మల్లయ్య వారి స్వగృహానికి వెళ్లి మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్, ముస్కు రవీందర్, మండల రాకేష్, పులిగిల్లరవి, ఆడెపు శ్రీధర్, చెన్నూరి యాదగిరి, మండల తిరుపతి, బొల్లం యాదగిరి పాల్గొన్నారు.

## లింగాపురంలో ఉపాధి పనులు ప్రారంభం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం గ్రామంలో జాతీయ ఉపాధిహామి పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఆజాదికా అమృత్ సరోవర్‌లో భాగంగా గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామంలోని గోబ్రియాకుంట వద్ద పనులు ప్రారంభించగా కూలీలు పిచ్చిమొక్కలు తొలగించే పనులు చేపట్టారు. ఇక రోజువారిగా ఉపాధి పనులు కొనసాగుతాయన్నారు. రైతులకు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు ఉంటాయన్నారు. ఈ పనులను ఉపాధికూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి ఈసీ కిషోర్, పంచాయతీ కార్యదర్శి నల్ల శ్వేత, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, పోతు పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాపోటీల్లో సత్తాచాటిన అక్కల్‌చెడ మహిళలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన మహిళా క్రీడాకారులు మరోసారి సత్తా చాటుకున్నారు. మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే పెద్ది సహకారంతో చెన్నారావుపేటలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. ఇందులో అక్కల్‌చెడ గ్రామానికి చెందిన మహిళలు రెండు రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కబడ్డీ విభాగంలో మహిళలు అన్ని రౌండ్లలో సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచారు. ఇందులో మహిళలు ఒంటి అనిత, చిలుక రవళి, పడిదెం గీత, శిరీష, శృతి, పాల్గొన్నారు.

# పరకాల వార్త

## బీసీలకు పరకాల నియోజకవర్గ టికెట్ కేటాయించాలి

**మోకపోతుల సురేందర్‌గౌడ్**

పరకాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



బీసీలకు పరకాల నియోజకవర్గ టికెట్ కేటాయించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల సురేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో జరిగిన సమావేశంలో నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే సీటు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ బీసీల టికెట్ ఇస్తే వారికి పూర్తి మద్దతు ఉంటుందని బీసీ అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉంటుందని అన్నారు. రాజకీయంగా అన్ని విషయాలపై అవగాహన బీసీ నాయకులను ఎన్నికల సమయానికి అగ్రవర్ణాలు తొక్కి పడుతూ వారికి టికెట్ రాకుండా చేస్తుందని, బీసీ వర్గాల పదువుల్లో ఉంటే బీసీ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలు నియోజకవర్గం సగానికి పైగా ఉన్న బీసీలను కాదని వేరే సామాజిక వర్గానికి ఇస్తే బీసీలను కలిసి కట్టుగా ఒకటై బీసీ అభ్యర్థి గెలుపుకై కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి రైతువిభాగం అధ్యక్షుడు పరికెల కిషన్‌రావు, విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవరకొండ నరేష్‌చారి, మహిళా విభాగం అధ్యక్షురాలు బీమగాని సౌజన్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నాయిని భరత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు సాంబయ్య, రాష్ట్ర నాయకులు తోట సత్యం, గిరిగాని బిక్షపతి, మండల నాయకులు మొర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

పరకాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పరకాల పోలీసులు చర్యలు ప్రారంభించారు. మంగళవారం గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన స్థలాలను గుర్తించి భవిష్యత్‌లో ప్రమాదాలు జరగకుండా రోడ్డు మధ్యలో డివైడర్‌లాంటి కోన్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ జూపల్లి శివరామయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబ పెద్దలు మరణించి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఎంతో మంది శతగాత్రులై ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాభోయే రోజుల్లో ప్రమాధాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ పుల్యాల కిషన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రాయపర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని కాట్రపల్లి, మద్దిరాల మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఎండి సైదాబి యాకమ్మ కుటుంబ సభ్యులను ఆదర్శ రైతు పొదుపు సంఘం సభ్యులు మంగళవారం పరామర్శించి ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సిరికొంగ వెంకన్న, సభ్యులు ఎండి. సైదులు, డాక్టర్ వెంకటమల్లయ్య, డా.శ్రీనివాస్, ఎండి. నాసర్, ఎండి. జలీల్, యాకయ్య, సత్తర్, రియాజ్, యాకుబ్‌పాషా, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇనగాల నీ వృత్తి ఏంటి?

**రేవంత్‌రెడ్డి ఓ తుపాకి రాముడు!**

**మున్సిపల్ చైర్మన్ సోదా**

**అనిత రామకృష్ణ**

పరకాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



రాజకీయాల్లో రాకముందు ఇనగాల వృత్తిని ఏంటని, రేవంత్‌రెడ్డి ఒక తుపాకీ రాముడుని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ వివరించారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం మాట్లాడారు. ఆంధ్ర ప్రాంత వాసులకు అడుగులకు మడుగులొద్దిన ఈ నాయకులు అమరవీరులకు దండ వేసిన దాఖలాలు ఉన్నాయని ప్రశ్నించారు. పరకాల గురించి రేవంత్‌రెడ్డికి ఏం తెలుసు, ఇనగాల ఖబర్దార్ అంటూ విమర్శించారు. పరకాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేరు తెలవని పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే ధర్మారెడ్డిని విమర్శించడం తగదన్నారు. రాజకీయాల్లోకి రాకముందు స్థానిక శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి వృత్తి రిత్యా కాంట్రాక్టర్ అని కాంట్రాక్ట్ పనులు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. పార్టీ కండువ కప్పుకునేందుకు సిగ్గుపడే నువ్వు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావడం పార్టీకి చాలా బాధాకరమని గుర్తు చేశారు. మీ నియోజకవర్గ ఇంచార్జి పేరు తెలవని రేవంత్‌రెడ్డి ప్రజల కష్టాలు ఎలా గుర్తుంటాయని గుర్తు చేశారు. ఓటుకు నోటు కేసులో నిన్ను ప్రజలు మర్చిపోలేదని ప్రజలు నమ్మరని గుర్తు అన్నారు. ఎమ్మెల్యే దర్మారెడ్డి అనునిత్యం ప్రజల వెంట ఉండి ప్రజల వెంట ఉండి పరకాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాడని ఆయన గురించి తెలవకుండా పిచ్చి కూతలు కూస్తే ప్రజలు తరిమి తరిమి కొడుతారని తెలిపారు. ఎమ్మెల్యే వృత్తి కాంట్రాక్టర్ పనులు చేస్తారని మరి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకటరామిరెడి వృత్తి ఏంటిదని ప్రశ్నించారు. ప్రజలను పక్కదోవ పట్టిస్తూ బీఆర్ఎస్ పార్టీపై ఎమ్మెల్యేపై అసత్య ఆరోపనలు చేయడం సరికాదని, నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధేమిటో ఆయన నిరూపించాలన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నిర్మించిన రోడ్లు, కుల, గ్రామ పంచాయతీ మహిళా సంఘ భవనాలు, కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి అభివృద్ధిని చూసే నియోజకవర్గ ప్రజలు రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారన్నారు. జోడో యాత్రలో రేవంత్‌రెడ్డి, ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి చేసిన అసత్య ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మునినఈసపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్, శనిగరపు రజిని నవీన్, పాలకుర్తి గోపి, ఏకు రాజు, నల్లెల జ్యోతి, అనిల్, గొర్రె స్రవంతి రాజు, బండి శ్రీధర్, పంచగిరి శ్రీనివాస్, బండి సదానందం, పట్టణ యూత్ అధ్యక్షుడు మొలుగూరి శ్రీనివాస్, బండి రమేష్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

రాయపర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



సైన్స్ అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుంది. విద్యార్థులు అందుబాటులో ఉన్నటువంటి పరిసరాలను ఉపయోగించుకొని సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి మండల నోడల్ అధికారి జడ్పిహెచ్ఎస్ పెరికేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పెరికేడు పాఠశాలలో సీవిరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులైన టి.కుమారస్వామి, రాధను వారు విద్యార్థులకు చేస్తున్నటువంటి సేవలకు గాను పాఠశాలలోని ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోవర్ధన్, రమేష్, మహేశ్వర్, సమ్మయ్య, అన్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యంపిడిఓ వివాహ వార్షికోత్సవ వేడుక

**-నిరాశ్రయులకు భోజనం ఏర్పాటు**

కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



కాటారం యంపిడిఓ పెద్ది పద్మ-ఆంజనేయులు దంపతుల 41వ వివాహ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. భీమారం పలవేల్పుల రోడ్డులో గల లార్డ్ ఆశ్రమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రంలో యంపిడిఓ కుమారులు రవికిరణ్, పృథ్వీ, కోడండ్లు సౌమ్య, మనీషా, మనవడు(మన్విత్) రేయాంష్‌తో కలిసి వేడుకలను నిర్వహించుకున్నట్లు తెలిపారు. వేడుకల అనంతరం వారికి భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ యంపిడిఓ దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాడు వైఎస్ఆర్... నేడు రేవంత్!

**అప్పట్లో ఏపీ... ఇప్పుడు తెలంగాణ**

**అనాటి వ్యూహం ఫలించేనా?**

పరకాల- ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీని గద్దె దించాలని ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఆయన చేపట్టిన పాదయాత్ర ఫలితంగా అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం విశేషం. అదే తరహాలో ప్రస్తుత టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన జోడో యాత్రకు విశేష స్పందన లభించడం పట్ల కాంగ్రెస్ పార్టీ వర్గీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అడుగుపెట్టిన ప్రతి గ్రామంలో పలువురిని పలకరిస్తూ వారి బాదలను వింటూ చిరంజీవి పోతున్నారని గ్రామీణ ప్రజలు చెప్పుకుంటున్నారు. అనాడు వైయస్సార్ లాగానే రేవంత్‌రెడ్డి కూడా ప్రజల గోడు వింటూ వాటి పరిష్కారానికి ఏకైక మార్గం కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే నంటూ ప్రజల ఎదుట కాంక్షిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి, వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు వాస్తవాన్ని వివరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి కంచు కోటలా ఉన్న పరకాల సెగ్మెంట్ ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించడంతో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. దాని నుంచి బయటపడడానికి కొన్నేళ్లు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి తరుణంలో వైయస్సార్ పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అదే రీతిలో నేడు రేవంత్‌రెడ్డి చేపట్టిన జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకి ఆనాటి శోభ వచ్చినా అన్ని ప్రజలు సంశయం వ్యక్తం చేస్తున్నారు.

**రేవంత్‌రెడ్డి యాత్రతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్తేజం :** కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్రకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకుల్లో ఉత్తేజం నిపుతోంది. గత ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ మనుగడ కొనసాగుతుందా..? లేదా అన్న మీ మాంసంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. రేవంత్‌రెడ్డి చేపట్టిన యాత్రతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. రేవంత్‌రెడ్డి జోడో యాత్రకు ఎక్కడ కూడా నాయకులు కార్యకర్తలు ఎటువంటి జన సమీకరణ చేపట్టకపోయినప్పటికి ఎవరికి వారే పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న యాత్రలోని ప్రసంగాన్ని వినడానికి స్వచ్ఛందంగా తరలివచ్చారు. జోడో యాత్రలో భాగంగా ఆయా గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి రేవంత్‌రెడ్డికి తమ సమస్యలను వివరిస్తూ బ్రహ్మరథం చెప్పారు. ఏదేమైనప్పటికీ రేవంత్‌రెడ్డిన చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు ఊహించని రీతిలో ఇటు ప్రజలు అటు కాంగ్రెస్ శ్రేణుల నుంచి అనూహ్య స్థాయిలో స్పందన లభించింది.

# టీఎస్ ఐసెట్ నోటిఫికేషన్ విడుదల



ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరానికి ఎంసీఏ, ఎంబీఏ కోర్సుల్లో అడ్మిషన్లు పొందడానికి గాను రాష్ట్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో మే 26,27వ తేదీల్లో అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి, కేయూ ఉపకులపతి ప్రొ.తాటికొండ రమేష్ వెల్లడించారు. మంగళవారం కేయూలోని కామర్స్ సెమినార్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఐసెట్‌కు 14ప్రాంతీయ కేంద్రాలను, అలాగే 75పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. మంగళవారం నోటిఫికేషన్ విడుదల కాగా మార్చి 6నుంచి మే 6వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు దరఖాస్తు రుసుము రూ.550లు, ఇతరులకు రూ.750 ఉంటుందని తెలిపారు. రూ.250అపరాధ రుసుముతో మే 12వ తేదీవరకు, రూ.500లతో మే 18వ తేదీవరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈపరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్‌ను మే 22నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. ఈ పరీక్షను మే 26,27తేదీలలో ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు నిర్వహించబడునని, సాయంత్రం 2.30గంటలనుంచి 5గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. ఈ పరీక్ష ఫలితాల తొలి కీ జూన్ 5న విడుదల చేస్తామని, అభ్యంతరాలు ఏమైనా ఉంటే జూన్ 8వరకు తెలుపాలని వారు కోరారు. పూర్తి ఫలితాలను జూన్ 20న విడుదల చేస్తామన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించవచ్చునని, ఐసెట్ కన్వీనర్ ప్రొ.వరలక్ష్మీ తెలిపారు. పూర్తి వివరాలకు టీఎస్ ఐసెట్ వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సమాజాభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకం

### -కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :

సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడంలో సైన్స్ పాత్ర అత్యంత కీలకంగా దోహదపడుతుందని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. మంగళవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక విప్లవం వచ్చిన తరువాత సైన్స్ పరిణామం ఎంతగానో విస్తరించిందని, యంత్రాల తయారీలోసైన్స్, ఇంజనీరింగ్ రెండు మానవ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాయని అన్నారు. డార్విన్ మానవ పరిణామ క్రమాన్ని ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. సమాజంలో విజ్ఞాన పెంపుదలకు సైన్స్ సోషల్‌సైనన్స అన్ని కలగలుపుగా ఉంటే పరిణామ క్రమం అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఐటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే ఆచార్యనండూరి ఉమా మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్యహనుమంతు, డాక్టర్ కర్ణాకర్, డా.జితేందర్, డా.ప్రసాద్, డా.ఫిరోజ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులకు ఉపకులపతి రమేష్ బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ భవనాన్ని త్వరితగతిన పూర్తిచేయాలి



మహబూబాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని నంతారం రోడ్డులో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ భవన పనులను మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణి మంగళవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవనాలను అత్యంత పటిష్టంగా నిర్మించాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. అలాగే నాణ్యతతో కూడిన ఐరెన్, సిమెంట్ వంటి సామాగ్రిని ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ ఉపేందర్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం దర్జీలను ఆదుకోవాలి

మరిపెడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

దర్జీలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని మరిపెడ మండల దర్జీల సంఘం సభ్యులు కోరారు. మంగళవారం టైలర్స్‌డే సందర్భంగా కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం దర్జీల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షునిగా కారంపూడి వీరన్న, ఉపాధ్యక్షులుగా ఉరుకొండ సతీష్, ప్రధాన కార్యదర్శిగా కారంపూడి యాదగిరి, కోశాధికారిగా మాడిశెట్టి విజయ్, గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ జాఫర్, శ్రీను, నాగభూషనాన్ని ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా శిక్షణ పొంది బట్టలు కుడుతున్న దర్జీలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన దర్జీలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రమేషన, సతీష్, వెంకన్న, రమేష్, ఉపేందర్, దామోదర్ తదితరులు ఉన్నారు.



## పేదల ఇండ్లను కూల్చొద్దు



మరిపెడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

ఎన్నో ఏండ్ల నుండి కూలినాలి చేసుకొని దబ్బులు పొదుపుచేసుకొని కట్టుకున్న ఇండ్లను అభివృద్ధి పేరుతో అధికారులు కూల్చొద్దని శ్రీరామవిలాస్ వీదివాసులు కోరుతున్నారు. మంగళవారం బాధితులు వీదిలో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ వీదిలో ధనికులు 20శాతం ఉంటే, పేదలు 80శాతం ఉన్నారన్నారు. పైసా పైసా కూడబెట్టుకొని రెండు గదులు పడేవిధంగా స్థలం కొనుగోలు చేసుకుంటే అందులో ఒక గదిని తొలగిస్తే ఉన్న ఒక్క గదిలో ఎలా ఉండాలని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పునరాలోచన చేసి అభివృద్ధి పేరుతో ఇండ్లను కూల్చోద్దని వేడుకున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గుగులోతు అమ్మి, ఎస్కె మల్సూర్, సోమ సురేష్, మాలి, రాంసింగ్, లక్ష్మి, హుస్సెన్, మొల్కయ్య, శ్రావణి, లక్ష్మి, నంజయ్ం, రాజేష్, రాజేశ్వర, ఉమ, మమత, వెంకన్న, నాగేశ్వర్‌రావు, బాలాజి, దేవేందర్, బాలు తదితరులు పాల్గొన్నారు.




## లక్ష్యసాధన ముఖ్యం



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :

లక్ష్యసాధన ముఖ్యం అని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి అన్నారు. విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీపరీక్షల కోచింగ్ సెంటర్‌ను పరిశీలించి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. స్వతంత్రంగా పనిచేయాలని, సృజన పెంపొందించుకోవాలని అన్నారు. లక్ష్య సాధనకోసం నైపుణ్యాలు పెంచుకోవాలని అన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 2022 నుంచి ప్రారంభించినట్లు గుర్తుచేశారు. వైస్‌చాన్సలరన ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్‌లను విద్యార్థుల కోసం పుస్తకాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సమాజానికి తిరిగి ఇవ్వాలి అన్నారు. మహనీయులను గుర్తుంచుకోని వారి ఆదర్శాలను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, పోటీపరీక్షల కోచింగ్‌సెంటర్ సంచాలకులు డాక్టర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేయూ పీహెచ్‌డీ ఫలితాలు విడుదల



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :

నవంబరు 25-27తేదీల్లో నిర్వహించిన కేయూ పీహెచ్‌డీ కెటగిరి 2 ప్రవేశాల పరీక్షా ఫలితాలను మంగళవారం వైస్‌చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ విడుదల చేశారు. మొత్తం 3575మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 2447మంది హాజరైనట్లు, ఫలితాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని తెలిపారు. వారి హాల్‌టికెట్, పుట్టిన తేదీ ఆధారంగా వారికి వచ్చిన మార్కులను చూడవచ్చునని, డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అడ్మిషన్‌ల సంచాలకులు ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

## గంగపుత్ర రాష్ట్ర అధ్యక్షుడి సంతాపసభ



మహబూబాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ ఎల్ మల్లయ్య ఈ నెల 25న గుండెపోటుతో హైద్రాబాద్‌లో తన నివాసంలో ఆకస్మికంగా మరణించడం బాధాకరం అన్నారు. మంగళవారం స్థానిక గంగపుత్ర భవనంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య అధ్యక్షతన సంతాపసభలోమాట్లాడుతూ.. మల్లయ్య మరణం గంగపుత్ర సంఘానికి తీరని లోటన్నారు. అందరితో కలిసిమెలసి ఉండేవాడని, సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో డోలి సత్యనారాయణ, బైరి సాంబమూర్తి, సాంబయ్య, దేశబోయిన వెంకటస్వామి, అనిల్‌కుమార్, రాజన్న, విజయ్, సునిల్‌కుమార్, శ్రీనివాస్, రాంమూర్తి, లింగబాబు, దశరథం పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## క్రీడలతో మానసిక ఉల్లాసం

దుగ్గొండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలు మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. అనంతరం క్రీడలతో పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలతో శారీరక దారుడ్యాన్ని పెంపొందిస్తుందన్నారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగతి రాజన్న, యాదగిరి సుధాకర్, అడుప సుధాకర్, స్వామి, ఏపీఎం గుజ్జుల రాజ్‌కుమార్, పిఇటిలు ఐలయ్య, స్వప్న, దేవేందర్, సీసీలు, పద్మ, శ్రీలత తదితరులు ఉన్నారు.

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్దాప్యంలో ఆనందంగా జీవించ వచ్చునని సమితి అధ్యక్షుడు ఎండి ఉస్మాన్ అన్నారు. మండల కేంద్రం పరమేశ్వర పురుషుల పొదుపు సంఘం 12వ వార్షిక సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వడ్డీవ్యాపారస్తుల వద్దకు వెళ్లి ఎక్కువ వడ్డీతో రుణాలు పొందవద్దన్నారు. ప్రతి ఒక్కరు పురుషుల పొదుపు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. పురుషుల సంఘంలో సభ్యత్వం పొంది సంఘాలను భలోపేతం చేయాలన్నారు. నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే జీవితంలో సు:ఖంగా జీవించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పోలోజు లింగమూర్తి, ఉపాధ్యక్షులు పులి బిక్షపతి, పాలకవర్గం మోహన్, రాజేందర్, జక్కుల రాజమౌళి, పోలోజు సదానందం, బూరుగు అశోక్, యాదగిరి కర్ణాకర్, బొటికె యుగేందర్, బట్టు బక్కయ్య, గణకుడు శంకేషి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో సైన్స్ దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు స్థానిక సిద్దార్థ గురుకుల హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని గురుకులం కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్‌సీవిరామన్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జగదీశ్వర్, గణేష్, విష్ణు, సృజన రమేష్‌గౌడ్, వేణు, ప్రదీప్‌కుమార్, కిషణ్, భద్రు, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అందవికారంలో తెలంగాణ గ్రామాలు

**-మాజీ ఎమ్మెల్యే రేవూరి**

నల్లబెల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ రెప్పపాటున కూడా విద్యుత్ అంతరాయం జరగదని గొప్పలు చెప్పి తెలంగాణలోని గ్రామాలను అందవికారంలో పడవేశారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని లెంకాలపల్లి శక్తికేంద్రం పరిధిలో ప్రజాగోస బిజెపి భరోసా ముగింపు కార్యక్రమం బస్తాండు కూడలిలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రేవూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా హామీలు అటకక్కె విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. గ్రామాలన్ని అందకారంలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 14, 15వ పంచ వర్ష ప్రణాళిక ద్వారా వచ్చిన నిధుల ద్వారానే గ్రామాలు అభివృద్ధిలో ఉన్నాయే తప్పా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ఇవ్వవల్సిన ఆదాయం ఇవ్వకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పాలన విఫలమైందన్నారు. అధికారంలో ఉన్న సర్పంచ్‌లే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్న పరిస్థితులతో పాటు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్న కనీసం మట్లాడలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారని కొత్త కొత్త పథకాల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేయడం కేసిఆర్ కుటుంబానికి పరిపాటిగా మారిందన్నారు. రాభోయే ఎన్నికల్లో ఓటు హక్కు ద్వారా బిఆర్‌ఎస్ పార్టీకి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు బుద్ధి చెప్పి బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం ఖాయమన్నారు. దేశ ప్రజలను నరేంద్రమోడి భారత దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపి ప్రపంచం మొత్తాన్ని భారత దేశం వైపు చూసేలా చేస్తున్న ప్రధానమంత్రిని అలాంటి పరిపాలన తెలంగాణ రాష్ట్రంలో సైతం వచ్చేలా ప్రజలు బిజెపిని భలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ కో సభ్యుడు జాటోతు సంతోష్‌నాయక్, మండల ఇంచార్జి రేసు శ్రీనివాస్, స్థానిక మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొట్ల పవన్, వల్లె రమేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజు, మామిండ్ల ఐలయ్య, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్లు, దళిత మోర్చ మండల అధ్యక్షుడు జన్ను కర్ణాకర్, కొయ్యాడ కుమార స్వామి, కేలోతు సుమన్ నాయక్, కోటగిరి లక్ష్మణ్, ఎద్దు మొగిళి, నూటెంకి మొగిళి, రాజ్‌కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బందికి సబ్బులు, బట్టలు పంపిణి

నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపాలిటీలోని 11వ వార్డులో పనిచేసే శాటినేషన్ సిబ్బందికి స్నానం సబ్బులు, బట్టలు, సబ్బులు కొబ్బరినూనెలను కౌన్సిలర్ గంప సునిత రాఘునాథ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, మేరుగు సాంబయ్య, చల్ల సోమ నర్సయ్య, సంగెపు శ్రీధర్, అంచూరి రాజేందర్,ద మల్యాల సాంబమూర్తి, వార్డు సభ్యులు మున్సిపల్ సిబ్బంది, జవాన్, భరత్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని శాస్త్ర సాంకేతికి రంగాల్లో రానించాలని విజ్‌డబ్ హైస్కూల్ డైరెక్టర్ జావెద్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా సైన్స్ పట్ల ఉన్న భయాన్ని పోగొట్టడానికి, అదేవిధంగా భవిష్యత్తులో జరగభోయే వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా పాఠశాలలో 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు సైన్స్ ఒలంపియాడ్‌ను నిర్వహించారు. ఈ ఒలంపియాడ్‌లో దాదాపుగా 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ ఇంచార్జి రహిమోద్దిన్, ఫ్రీస్కూల్ ప్రిన్సిపాల్ హారిక, సైన్స్ ఉపాధ్యాయులు రగుపతిరెడ్డి, కరుణాకర్, వెంకటేశ్వర్లు, సుకన్య, అరుణ, శిరీష, సుహాసినిలతో పాటు ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి ఇంగ్లీషుమీడియం పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులకు వైజ్ఞానిక క్విజ్ పోటీలు నిర్వహించడంతో పాటు 80 ఎజ్జిబీట్‌లు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మొత్తం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఉషామేరి కరస్పాండెంట్ మరియాదాస్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం సైన్స్‌పండుగ




వాతావరణంలో పలువురిని ఆకట్టుకుంది. ఇందులో సైన్స్ ఉపాధ్యాయులు బొద్దుల సాంబమూర్తి రవీందర్, రవళి, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

సైన్స్‌తో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చని నెక్కొండ ఎంపిడివో ప్రవీణ్‌కుమార్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని యూపిఎస్ పనికర పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల ఎంపిడివో ప్రవీణ్‌కుమార్, ఎంఇవో రత్నమాల హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి విజ్ఞాన శాస్త్రాన్ని అందించిన భారతదేశ భావి పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.అనిత, డి.సుకన్య, కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

విద్యార్థులు నూతన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎక్సిబీట్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలో సీవి రామన్‌ను ఆదర్శంగా తీసుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి పరిశోధకుడిగా తయారు కావాలన్నారు. విజ్ఞాన శాస్త్ర విషయాలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. విజ్ఞాన శాస్త్ర విషయాలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల ఎగ్జిబిట్స్‌ను ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, వెంకన్న, నీలావతి, ఎంఎ అజీజ్, మహేష్, సుశీల, కరుణ, వీరభద్రయ్య, మధుసుదన్, అడుప సుధాకర్ పాల్గొన్నారు. కాగా మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీవీరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం విద్యార్థులు ఎగ్జిబిట్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, ప్రవీణ్‌కుమార్, వెంకటరావు, మొగిళి, ప్రభాకర్, సుకుమార్, రాజు, కోటి, కిరణ్, రమేష్, సురేష్, బషీరోద్దిన్, వీరేందర్, సంతోష్, కృష్ణమూర్తి, కర్ణాకర్, సోమరాణి, సునీత, అనిత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీల వర్గీకరణ చేసి చిందులకు న్యాయం చేయాలి

**చిందుల సంక్షేమానికి పథకాలు రూపొందించాలి**

**డబుల్ బెడ్రూం ఇళ్లు, 3 ఎకరాల భమి ఇవ్వాలి**

**చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు**

*ములుగు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :*
చిందు హక్కుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని చిందు హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గజవెల్లి గణపతి, రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు ప్రభుతా ్వన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ ఆవరణలో చిందు హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గజవెల్లి గణపతి మాట్లాడుతూ రాష్ట్రంలో చిందు కళాకారులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని జాప్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణ చేసి చిందులకు న్యాయం చేయాలని వారు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కేవలం ఒక్క మాదిగల సమస్యే కాదని 57 కులాల సమస్యని ఆయన అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిందు కులస్థులు సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారని, దళితుల్లో దళితులుగా ఉండి వివక్షకు, సామాజిక అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత ్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో చిందులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, 3 ఎకరాలు భూమి, పంపిణిలో చిందు కులస్థులకు న్యాయం జరుగడం లేదని, మా వాటా మాకు దక్కాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ చిందు కళాకారులు రాష్ట్రంలో ఎలాంటి ప్రోగ్రాంలు లేక ఉపాధి కోల్పోతున్నారని, చిందు కల అంతరించి పోతుందని, కళను , కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, వృద్ధాప్య పింఛన్లు 50 సంవత్సరాలు పై బడిన వారికి ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వక్తలు జిల్లా కమిటీ ఏర్పాటుకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నాయకులు శరత్, రాజేశ్వర్, చిరంజీవి, శ్రీహరి, నరహరి, శోభన్, రాంబాబు, శ్రీనివాస్, సతీష్, వెంటయ్య, శ్రీధర్, శ్రీకాంత్, సింహాద్రి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలకు కారకులైన నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

**కళాశాలల్లో ర్యాగింగ్‌లను అరికట్టాలి**

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్**

*ములుగు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు అమ్మాయిలకు ర్యాగింగ్‌ల మానసిక వేదింపుల వలన ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, ర్యాగింగ్‌కు బలైన డా. ప్రీతి, ఇంజనీరింగ్ విద్యార్థినీ రక్షిత ఆత్మహత్యలకు కారకులైన నిందితులకు కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ తెలిపారు. ర్యాగింగ్ చట్టాలను విద్యాసంస్థల్లో పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేఎంసీ పీజీ విద్యార్థినీ ప్రీతి సీనియర్ సైఫ్ వేదింపులకు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడి ఐదు రోజులు మృత్యువుతో పోరాడి చనిపోయిందని తెలిపారు. నర్సంపేట లో ఓ ఇంజనీరింగ్ కాలేజీలో సీనియర్ వేదింపులకు బలైన రక్షిత, ప్రేమ వ్యవహారంలో స్నేహితుడి చేతిలో చనిపోయిన హారిలు ఇలా చూస్తూ వేళ్తే అందరు ఉన్నత చదువుతున్న విద్యార్థులేనని ఆయన ఆవేదన చెందారు. గిరిజన విద్యార్థి ప్రీతి పలుమార్లు ప్రిన్సిపాల్, హెచ్ఓడి, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆయన



తెలిపారు. ప్రీతి ఘటనపై పలు అనుమానాలు ఉన్నాయని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు రవి, సునీల్, సుధాకర్, రమేష్, చంటి దేవెందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్ల ప్రజల ఆస్థి ఎంత, కేసీఆర్ ఆస్థి ఎంతో కేటీఆర్ చెప్పాలి

## -మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజు

*కన్నాయిగూడెం ప్రభాతవార్త:*
బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కావేరి సంతోష్ ఆధ్వర్యంలో బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా వచ్చిన కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజు మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్న నాలుగు కోట్ల ప్రజలు కేసీఆర్ కుటుంబ సభ్యులే అంటున్నా మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆస్థి 2014లో ఆస్థి ఎంత కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మీ ఆస్థి ఎంతో చెప్పాలని, అదేవిధంగా నాలుగు కోట్ల ప్రజల ఆస్థి తెలంగాణ రాకముందు ఎంత ఉన్నది, తెలంగాణ వచ్చాక తెలంగాణ ప్రజల ఆస్థి ఎంత పెరిగిందో చెప్పాలని, తెలంగాణ రాకముందు కేసీఆర్ ఆస్థి ఎంత, తెలంగాణ వచ్చాక ఇప్పుడు కేసీఆర్ ఆస్థి ఎంతో నాలుగు కోట్ల ప్రజలకు చెబుతే బాగుంటాదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ డాక్టర్ రామరాజునేత అన్నారు. నాలుగు కోట్ల ప్రజలలో దళిత హుజన వర్గాల వారి నిహత్యలు చేస్తే ఎందుకు ఎనుకౌంటర్ చెయ్యలేదు. ప్రియాంక రెడ్డినీ హత్యచేసిన దళిత కుటుంబాలకు చెందిన



వారిని ఎందుకు ఎనకౌంటర్ చేశారు. అదే ఆదిలాబాద్‌లో హత్యకు గురైన టేకు లక్ష్మిని హత్యచేసిన వారికి ఎందుకు ఎనుకౌంటర్ చెయ్యలేదు. కేఎంసీ ప్రీతి నాయక్ ఆత్మహత్యకు కారణమై సైపును ఎందుకు ఎనుకౌంటర్ చెయ్యలేదో కేటీఆర్ చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం, యువమోర్చా నాయకులు చిలుముల ప్రవీణ్, కుమ్మరి నాగయ్య, బీరెల్లి సుధాకర, కావిరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ దివాలాకోర్ బడ్జెట్ -సిపిఐ

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*

కేంద్ర బడ్జెట్ దివాలా కోరు బడ్జెట్ అని సిపిఐ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో సిపిఐ ఎ ఆధ్వర్యంలో బడ్జెట్‌కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల కేంద్ర ప్రభుతవనం ప్రవేశపెట్టిన బడ్జెట్ విధానానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేశారని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో గత బడ్జెట్ కన్నా ఉపాధి హామీ పనుల్లో 25వేల కోట్లు వేసిందని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తారని, ప్రకటించి ప్రభుత్వం ఎరువుల సబ్సిడీలు కూడా తగ్గించిందని, రాన్నున రోజుల్లో పేద ప్రజలకు అధిక భారాలు పడనున్నాయని ఆందోళన వ్యక్తం ఏశారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల ధరలు పెరిగి, గ్యాస్ ధరలు పెరిగి ఇబ్బంది పడుతున్న ప్రజలకు ప్రభుత్వం బడ్జెట్‌లో పేద ప్రజలకు ఇచ్చే సబ్సిడీని తగ్గించి వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే ప్రభుత్వం పేదలకు ఇచ్చే సిబ్సిడీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిట్టిబాబు, మండల నాయకులు నాగరాజు, పంజాల శ్రీను, సామచంద్ర రెడ్డి, సీతారామరాజు, మడీ కొండ రమేష్, అంబాల మురళి, మల్లారెడ్డి, గొంది రాజేష్, దడుగుల కొండయ్య, మంచాల కవిత, గుండు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## అంగన్వాడీ కేంద్రాలని సందర్శించిన జడ్పి, సీఈఓ

*ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:*



ఏటూరునాగారం మండలం కోయగూడ ఎల్లాపూర్ గ్రామ పంచాయతీలోని రాంనగర్(2), లాభాడి తండా గ్రామాలలో ఉన్న అంగన్వాడీ సెంటర్‌లని జెడ్పి, సీఈఓ ప్రసూన రాణి తనిఖీ చేసి, అంగన్వాడీ టీచర్లకి, పిల్లల పౌష్టికాహారం మీద తగు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మినారాయణ, ఈజిఎస్ ఏపీఓ అంకుప్, ఉపసర్పంచ్ నాగేష్, టిఎఎఫ్ఎ, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ దివాలాకోర్ బడ్జెట్ -సిపిఐ

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*



కేంద్ర బడ్జెట్ దివాలా కోరు బడ్జెట్ అని సిపిఐ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో సిపిఐ ఎ ఆధ్వర్యంలో బడ్జెట్‌కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల కేంద్ర ప్రభుతవనం ప్రవేశపెట్టిన బడ్జెట్ విధానానికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం చేశారని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో గత బడ్జెట్ కన్నా ఉపాధి హామీ పనుల్లో 25వేల కోట్లు వేసిందని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తారని, ప్రకటించి ప్రభుత్వం ఎరువుల సబ్సిడీలు కూడా తగ్గించిందని, రాన్నున రోజుల్లో పేద ప్రజలకు అధిక భారాలు పడనున్నాయని ఆందోళన వ్యక్తం ఏశారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల ధరలు పెరిగి, గ్యాస్ ధరలు పెరిగి ఇబ్బంది పడుతున్న ప్రజలకు ప్రభుత్వం బడ్జెట్‌లో పేద ప్రజలకు ఇచ్చే సబ్సిడీని తగ్గించి వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే ప్రభుత్వం పేదలకు ఇచ్చే సిబ్సిడీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిట్టిబాబు, మండల నాయకులు నాగరాజు, పంజాల శ్రీను, సామచంద్ర రెడ్డి, సీతారామరాజు, మడీ కొండ రమేష్, అంబాల మురళి, మల్లారెడ్డి, గొంది రాజేష్, దడుగుల కొండయ్య, మంచాల కవిత, గుండు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*
పంచాయతీ హ్యాబిషన్ ఎక్కల గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ ద్వారా మంజూరైన నిధుల కింద సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. రూ. 10 లక్షలు వెచ్చించి ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, ముక్కెర లాలయ్య, పగిడిపల్లి ఎలేశం, ఎం. ముత్తయ్య, పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యోగా మహోత్సవాలను విజయవంతం చేయాలి



## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
హార్ట్‌ఫుల్ నెస్, శ్రీరామచంద్రమిషన్ సంస్థల యోగా మహోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మార్చి 3, 4, 5వ తేదిల్లో ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న యోగ మహోత్సవ కార్యక్రమంపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, సీపీ రంగనాథ్, వరంగల్, హనుమకొండ కలెక్టర్‌లు గోపి, సీక్తపట్నాయక్, కూడా చైర్మన్ సుందర్‌యాదవ్, జీడబ్ల్యూఎంసీ కమీషనర్, ప్రావీణ్య, హెల్త్ వర్సిటీ, కేయూ వీసీలు, రామచంద్ర మిషన్ ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. మొత్తం మానవాళి సంపూర్ణ ఆరోగ్యాన్ని, శ్రేయస్సును ఆకాంక్షిస్తూ, హార్ట్ ఫుల్ నెస్, శ్రీరామచంద్రమిషన్ సంస్థలు, యావత్ భారత దేశంలోనే గాక ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నగరాల్లో కూడా ఈ యోగామహోత్సవాలను నిర్వహించ తలపెట్టడం జరిగింది. ఇందులో ఆసనాలు, ప్రాణాయామాలు, ముద్రలు, ఆయుర్వేదము, ధ్యానం, నేర్పుతారు. వీటిని గురించి ప్రత్యేక అనుభవపూర్వకంగా తెలుసుకునే విధంగా సమగ్ర అవగాహన కలగడం కోసం మూడు రోజులు పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారన్నారు. భారత దేశ అమృత మహోత్సవాల సందర్భంగా ఈ యోగా మహోత్సవాలను హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ, హార్ దిల్ ధ్యాన్, హార్ దిన్ ధ్యాన్ అనే నినాదంతో నిర్వహిస్తున్నదన్నారు. అంటే ప్రతి హృదయం ధానించి, ప్రతి రోజు ధ్యాన్యఇ ధ్యానించాలి అని నినదిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారం అందిస్తున్నది. ఈ ఉత్సవాలు 2023 ఫిబ్రవరి 17, 18, 19 తేదిల్లో హైదరాబాదులో ప్రారంభమయ్యాయి. ఇప్పుడు హన్మకొండ, వరంగల్, ఆర్ట్స్ కాలేజి గ్రౌండ్‌లో మార్చి 3, 4, 5వ తేదిల్లో నిర్వహించ బోతున్నదన్నారు. ఈ యోగా మహోత్సవ్ రెండు భాగాలుగా ఉంటుందని, మొదటి భాగం శారీరక ఆరోగ్యం కోసం(ఆసనాలు, ముద్రలు, ప్రాణాయామాలు, రెండవ భాగం మానసిక ఆరోగ్యం కోసం (హార్ట్ ఫుల్ నెస్ యాగిక ధ్యానప్రక్రియలు) ఇది మూడు ఇతి వృత్తాలతో కూడి ఉంటుందని ఆందోళన, రోగ నిరోధక శక్తి, రక్తపు పోటు, మధుమేహం, ఇలా ఒకొక్కక్క రోజు ఒక్కొక్క విషయానికి సంబంధించిన యోగసనాలు, ముద్రలు, ప్రాణాయామాలు, నేర్చబడుతాయన్నిరు. దీనితో పాటు దివ్యశక్తి ప్రసరణతో కూడిన హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన్య ప్రక్రియలను కూడా ప్రతి రోజు నెర్పించడం జరుగుతుందన్నారు. ఇందులో విద్యార్థులు, సామాన్య ప్రజలు అందరు పాల్గొనాలన్నారు ఈ మీడియా సమావేశంలో వీసీలు, రామచంద్ర మిషన్ ప్రతినిధులు, మాట్లాడారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆహ్వాన పత్రాలు, మంత్రి, ఇతర అథిథులు ఆవిష్కరించారు.

# కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని స్వరూప

**మహాముత్తారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన బోయిని స్వరూప జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా అన్ని రంగాల్లో ప్రతిభతో పాటు అవార్డును సైతం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామంలో పుట్టి కరాటేలో ప్రతి కనబరచడంతో పలువురు అభినందిస్తున్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు ఆహ్వానం



**రేగొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
మార్చి నెలలో కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం జాతర, బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్, సింగరేణి అసిస్టెంట్ మేనేజర్, జిల్లా అదనపు ఎస్‌పి వరికోలు శ్రీనివాసులు, భూపాలపల్లి డిఎస్‌పి అడ్లూరి రాములు, ట్రాన్స్‌కో, డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి, రేగొండ యంపిడిఓ, ట్రాన్స్‌కో ఏఈ, ఇతర అధికారులకు బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను అందించినట్లు ఆలయ కార్యానిర్వాహణాధికారి బిల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మాదాడి అనిత-కరుణాకర్ రెడ్డి, డైరెక్టర్ పోగు సుమన్, పబ్బ ఓదేలు, ఆలయ నిర్వాహకులు రవి, రాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పరిశ్రమను తాకట్టు పెడుతున్న పాలక ప్రభుత్వాలు

## సింగరేణి నిధులను దారి మళ్లిస్తున్న కేసిఆర్
## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవిభక్త కవల పిల్లలు
## గేట్ మీటింగ్‌లో ద్వజమెత్తిన రేవంత్‌రెడ్డి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
తెలంగాణకు కొంగు బంగారంగా లాభాల బాటలో పయనిస్తున్న సింగరేణి సంస్థను కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేసేందుకు కేంద్రంలోని మోడి, రాష్ట్రంలోని కేసిఆర్ సర్కార్ కుట్రలు చేస్తున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో రేవంత్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి పట్ల తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. ఈ గేట్ మీటింగ్‌కు ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి బి జనక్ ప్రసాద్ అధ్యక్షత వహించగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. దేశంలో అధికారంలో కొనసాగిన కాంగ్రేస్ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను గాడిలో పెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగు పరచిందని, బీడిఎల్, బిహెచ్‌ఈఎల్, రైల్వే, ఎయిర్ ఇండియా, సింగరేణి, విద్యుత్ రంగంలో సమూల మార్పులు తీసుకురాగా లాభాలతో నడుస్తున్న క్రమంలో కార్పోరేట్ సంస్థలకు ఫ్రెండ్స్‌గా మారి వారికి అప్పగించటం కోసం కుతంత్రాలు చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రేస్ అభివృద్ధి చేసిన సంస్థలను మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ వంటి కార్పోరేట్ సంస్థలకు అప్పగించటం కోసం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి పరిరక్షణ కోసం కాంగ్రేస్ కట్టుబడి ఉందని, వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే సంస్థను కాపాడటం జరుగుతుందని అన్నారు. సింగరేణిలో కవిత, ఆర్టీసిలో హరీష్‌రావులు గుత్తాదిపత్యం చెలాయిస్తున్నారని, ఆయా సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకొని రాజకీయ జోక్యంతో నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో చేపడుతున్న ప్రతి బిల్లుకు తెలంగాణ సర్కార్ మద్దతు పలికుతూ ఓటింగ్‌లో పాల్గొంటూ ప్రవేటీకరణ విధానంను ప్రోత్సహిస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవిభక్త కవల పిల్లలు అని అభిప్రాయపడ్డారు. తాడిచర్ల బ్లాకు, ఒడిస్సాలోని నైనీ బ్లాకును టిఆర్‌ఎస్‌కు చెందిన వారికి అప్పగించటం జరిగిందని ఈ విషయంలో టిఆర్‌ఎస్ నాయకులు ఎందుకు నోరు విప్పటం లేదని ప్రశ్నించారు. ఓ వైపు సింగరేణిలో ప్రవేటీకరణ జోరుగా సాగుతుండగా ఆ సంస్థకు చెందిన సీఎండీ శ్రీధర్ మాత్రం ప్రభుత్వంకు అనుగుణంగా పనిచేస్తూ సంస్థను దెబ్బతీస్తున్నారని అన్నారు. సింగరేణి సీఎండీ శ్రీధర్ 8 ఏళ్లుగా పదవిలో కొనసాగుతూ సింగరేణి సంస్థకు చెందిన నిధులను ఇతర ప్రాంతాలైన గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట వంటి నియోజక వర్గాలకు నిధులను కేటాయించటం సరికాదని అన్నారు. సింగరేణిలోని పలు బ్లాకులను ప్రవేట్ సంస్థలకు అప్పగించకుండా ఎందుకు సింగరేణి కార్మికులతో ఉత్పత్తి చేయటం లేదని అన్నారు. కేంద్రం, రాష్ట్రంలో గడచిన 10 ఏళ్లలో రాక్షసపాలన సాగుతుందని, రానున్న ఎన్నికల్లో ఆయా పార్టీలకు సింగరేణి కార్మికులు తగిన బుద్ధిచెప్పి ఓడిస్తే సింగరేణి పరిశ్రమకు పూర్వవైభవం తీసుకువస్తామని ప్రకటించారు. అనంతరం మాజీ మంత్రి, కాంగ్రేస్ పార్టీ జాతీయ కార్యదర్శి, మంథని ఎంఎల్‌ఏ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ నిర్వహించే పాదయాత్ర సందర్భంగా సింగరేణి కార్మికుల సమస్యలను వివరించటం జరిగిందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే సింగరేణి కార్మిక కుటుంబాల్లో వెలుగులు తీసుకువస్తామని వెల్లడించారు. కార్మికుల శ్రమతో వస్తున్న లాభాలను తెలంగాణ ప్రభుత్వం కోల్‌బెల్ట్ ప్రాంతాల అభివృద్ధి కోసం ఖర్చు చేయకుండా ఇతర ప్రాంతాలకు కేటాయించటం పట్ల తీవ్రంగా ఖండించారు. బీజేపీ, టిఆర్‌ఎస్ పాలనలో అన్ని రంగాలు విఫలం అయ్యాయని, రానున్న రోజులలో తగిన గుణపాఠం చెప్పాలని శ్రీధర్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, పీసీసీ మెంబర్ చల్లూరి మధు, ఐఎన్‌టియుసి కేంద్ర, బ్రాంచీ కమిటీ నాయకులు ధర్మపురి, పసునూటి రాజేందర్, జోగ బుచ్చయ్య, రఘుపతిరెడ్డి, బి.మదుకర్‌రెడ్డి, హుస్సేన్, కుడుదుల శంకర్, వేణుగోపాల్, లక్ష్మినారాయణ, క్రిష్ణ, గట్టురాజు, బండి శ్రీనివాస్, కోంరయ్య, కాంగ్రేస్ నాయకులు బుర్ర కోంరయ్య, రాంనేని రవీందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, రూరల్ అద్యక్షుడు సుంకరిరాంచంద్రయ్య, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్, ఎస్టీ సెల్ జిల్లా అద్యక్షుడు సమ్మయ్య నాయక్, నాయకులు మహేష్, అంబాల శ్రీనివాస్, ఆకుల మహేందర్, పిప్పాల రాజేందర్, రజనీకాంత్, తోట రంజిత్, పృధ్వీ, చరణ్, ఉప్పుగల్ల కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపాలిటి బడ్జెట్ సమావేశం



**భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
భూపాలపల్లి మున్సిపాలిటి బడ్జెట్ సమావేశం 2023=24 మంగళవారం మున్సిపాలిటి సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంకు చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి అధ్యక్షత వహించగా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్‌ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, కమీషనర్ పూజారి అవినాష్, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గౌరవ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అంచనా వ్యయం 2654.51 లక్షలు కాగా వ్యయం 2654.51గా నిర్ణయం తీసుకున్నారు. మున్సిపాలిటి సాధారణ నిధుల ద్వారా అంచనా ఆదాయం 856.29 లక్షలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల గ్రాంట్ల ద్వారా అంచనా ఆదాయం 1778.22 లక్షలు, గ్రీన్ బడ్జెట్ అంచనా ఆదాయం 118.80 లక్షలు, వివిధ రకాల డిపాజిట్లు లోన్లు ద్వారా ఆదాయం 20.00 లక్షలు అన్ని కలుపు కొని 2654.51 లక్షలు వ్యయంగా సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

# బారసాల కార్యక్రమంలో తూర్పు ఎమ్మెల్యే నరేందర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వ్యక్తిగత ఫోటో గ్రాఫర్ అయిన ఇట్టబోయిన రాజు దంపతులకు ఇటీవల కుమారుడు జన్మించాడు. మంగళవారం జరిగిన వారి కుమారుని బారసాల కార్యక్రమ వేడుకలను ముఖ్య అతిథిగా తూర్పు ఎమ్మెల్యే నరేందర్ హాజరై చిన్నారిని దీవించి నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యవకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మారపెల్లి రామచంద్రారెడ్డికి ఘన సన్మానం



హసన్‌పర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

వాకర్స్ ఇంటర్నేషనల్ 303 వరంగల్ డిప్యూటీ గవర్నర్ మారపెల్లి రామచంద్రారెడ్డికి హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. హసన్‌పర్తి మినీ ట్యాంక్‌బండ్‌పై వరంగల్ వాకర్ అసోసియేషన్ డిప్యూటీ గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్ చేయాలని ఆరోగ్యంగా ఉంటేనే తన కుటుంబం తన గ్రామం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అందరూ వాకింగ్ చేయుటకు వాకర్లంతా ప్రోత్సహించాలని కోరారు. కోట్లా రూపాయలు, ఆస్తులు ఎన్ని ఉన్నప్పటికీ ఆరోగ్యాన్ని మించిన సంపద లేదన్నారు.

## సైన్స్ ఫేర్‌లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



హసన్‌పర్తి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సెయింట్ మేరీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌లో విద్యార్థిని విద్యార్థులు తమదైన శైలిలో అద్భుతాలు సృష్టించారని ఇలాంటి వాటితోనే పిల్లల నైపుణ్యం తెలుస్తుందన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు అధ్యాపకుల అవగాహన కల్పించి తీర్చి దిద్దాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ సదానందం, వెంకటేశ్వర్లు, కల్పనరెడ్డి, బిద్రి నారాయణరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫెన్షనర్స్ అసోసియేషన్ క్యాలెండర్ డైరీని ఆవిష్కరించిన ఎంపీ రవిచంద్ర



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫెన్షనర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్, డైరిని రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసంలో ప్రభుత్వ ఫెన్షనర్స్ అసోసియేషన్ ప్రముఖులు ఈ నర్సింహారెడ్డి జీ. వీరస్వామి, కే. సమ్మారెడ్డికి, సుధీర్‌బాబు, ఎస్. రాజయ్య, జీ. సత్యనారాయణలతో సమావేశమై ఆయన వారి యోగక్షేమాలను వారు వరంగల్ నగరంలోని తమ కార్యాలయానికి కావలిసిన ఫర్నిచర్ కొనుగోలు కోసం ఎంపీ రవిచంద్రను కోరగా ఆయన స్పందించి వెంటనే స్నేహపూర్వకంగా ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొల్లుగొడ్డు శ్రీనివాస్, పానసర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్‌తో ఆకట్టుకున్న గ్రామ అధికారులు



భీమదేవరపల్లి, ప్రభాతవార్త

క్రికెట్ పోటీల్లో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి రెండు మండలాల గ్రామ అధికారులు ఆడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి డిపివో జగదీశ్వర్, ఎంపీడీవో భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికై ప్రజల సౌకర్యాల కోసం నిరంతరం శ్రమిస్తూ విధులు నిర్వహిస్తున్న వారికి మానసిక శారీరక ఉల్లాసంతో పాటు సే స్నేహపూర్వక క్రికెట్ మా ్యచ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో కార్యదర్శులు పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాల హైమావతి, మధుసూదన్, ఎంపివో నాగరాజు, ముల్కనూర్ కార్యదర్శి పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఐనవోలు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని వంతిని గ్రామ రైతు వేదికలో రైతు బంధు సమితి సభ్యుల సమక్షంలో వ్యవసాయ శాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామ కో-ఆర్డినేటర్ బండి శ్రీనివాస్, ఏఈవో సువర్ణ, రైబస సభ్యులు, రైతులు సీక బాబు, చాగంటి రాజు, బూస కుమారస్వామి, మేకల ప్రశాంత్, ఇజ్జగిరి గణేష్, జన్ను రజిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఫోల్స్‌కు క్రాసారాలు ఫిట్టింగ్ చేయాలని కాంట్రాక్టర్‌కు సూచన

### 'వార్త' కు స్పందించిన నడికూడ ఏఈ

నడికూడ, ప్రభాతవార్త:

నడికూడ మండల కేంద్రంలో జరుగుతున్న విద్యుత్ పనులపై 'వార్త' పత్రికలో 'ప్రమాదకరంగా విద్యుత్ పనులు... పట్టించుకోని అధికారులు' అనే వార్త ప్రచురితం కాగా నడికూడ ఏఈ విశ్వప్రసాద్ స్పందించి పనులను మంగళవారం పరిశీలించారు.

మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ కోసం విద్యుత్ లైన్స్ షిఫ్టింగ్ చేయడం జరుగుతుంది. విద్యుత్ లైన్స్ ఇండ్లకు దగ్గరగా కావడం వలన ప్రమాదకరంగా ఉన్న వద్ద ఫోల్స్‌కు సైడ్ క్రాసారాలు ఫిట్టింగ్ చేయాలని సంబంధిత కా ంట్రాక్టర్‌కు ఏఈ విశ్వప్రసాద్ సూచించారు.

## చైతన్య ఈ టెక్నో పాఠశాలలో సైన్స్ ఫెయిర్

### ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ కొత్త వాడలోని సైన్స్ ఫేయిర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూన్స్ ఫేయిర్‌లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో తల్లిదండ్రులకు విచ్చేసిన అతిథులకు వారు స్వయంగా తయారు చేసిన ప్రాజెక్ట్ మెటీరియల్స్‌తో వివరాలను వివరించడంతో పాటు ప్రాణాపాయ స్థితిలో అత్యవసర సేవల గురించి అవగాహన కల్పిస్తూ, నేటి ఆహారపు అలవాట్లు ఆరోగ్య భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులు చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్థానిక కార్పొరేటర్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, డివిజన్ ముఖ్య నాయకులతో తదితరులు పాల్గొన్నారు.




## మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు



ఐనవోలు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంలో ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, దేవాదాయశాఖ పరిశీలకులు సంజీవరెడ్డి పర్యవేక్షణలో మంగళవారం మహబూబాబాద్ లక్ష్మీ వెంకటేశ్వర సేవ సమితితో కలిసి సిబ్బంది ఆలయ హుండీ లెకి ్కంపు చేపట్టారు. స్వామివారికి భక్తులు చెల్లించిన మొక్కుల కానుకలు నగదు రూపంలో రూ. 39,82,104ల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. అలాగే టిక్కెట్ల ద్వారా రూ. 1,14,19,568లు రాగా తేదీ 20.01.2023 నుండి 28.02.23 వరకు 38 రోజులకుగాను మొత్తం ఆదాయం రూ. 1,54,01,672లు వచ్చినట్లు పేర్కొన్నారు. మిశ్రమ వెండి, బంగారం తిరిగి హుండీలో వేశారు. గత సంవత్సరం కంటే ఆదాయం రూ. 6,71,200లు పెరిగినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రమేష్, కానిస్టేబుల్స్ నాగరాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగుర్లకు శుభాకాంక్షలు తెలిపిన లోకటి నగేష్



నడికూడ, ప్రభాతవార్త:

ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా రెండవ సారి ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావును నడికూడ మండల అరె సంఘం నడికూడ మండల అధ్యక్షుడు లోకటి నగేష్, వాంకె రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన అదనపు కలెక్టర్

నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీవాఖాడే మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిని ఆసుపత్రిలో ఉన్న పలు వార్డులను పరిశీలించి, అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన ఆమె సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఇద్దరు గైనకాలజీ వైద్యుల మధ్య ఇటీవల గొడవ జరిగిందని, అందుకు సంబంధించిన విచారణ నిమిత్తం అదనపు కలెక్టర్ వచ్చినట్లు కూడా సమాచారం. ఇందుకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఆసుపత్రికి వచ్చిన అదనపు కలెక్టర్‌కు ఆసుపత్రి సూపరిడెంట్ గోపాల్, ఆర్ఎంవో మనోజ్‌లాల్, వైద్యులు విరిన్, పూర్ణిమ, రాజ్యలక్ష్మిలు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.



జనగామ వార్త

# సెయింట్ మేరీస్‌లో ఘనంగా ఐనస్టాటిక్ సైన్స్‌ఫేర్

**- సైన్స్‌తోనే మన జీవితం**

**-డీసీపీ పి.సీతారాం**

*జనగామ టౌన్, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త :*

విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని చదువును కష్టంగా కాకుండా ఇష్టంతో చదివి అద్భుతాలను సృష్టించాలని డీసీపీ పి.సీతారాం అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లోని సెయింట్‌మేరీస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని డైరెక్టర్ తుమ్మ ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జైమోన్ థామస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా ఐన్ స్టాటిక్ సైన్స్‌ఫేర్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ సీతారాం హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా డీసీపీ సీతారాం మాట్లాడుతూ నేనుకూడా ఒకసైన్స్ విద్యార్థినే అని, ఈనాటి కార్యక్రమాలను చూస్తుంటే నేను



గడిపిన చిన్ననాటి సంగతులు గుర్తుకు వస్తున్నాయన్నారు. సైన్స్ అంటే మన చుట్టూ ఉన్న ప్రతీది సైన్స్ అని, మనం పీల్చేగాలి, మనం వదిలే గాలికూడా సైన్స్ అని, సైన్స్‌తోనే మన జీవితం అని, మనం చేస్తున్న ప్రతి పనీ సైన్స్ అన్నారు. ప్రతీ విద్యార్థి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని చదువును కష్టంగా కాకుండా ఇష్టంతో చదివి అద్భుతాలను సృష్టించాలని విద్యార్థులకు తెలిపారు. డైరెక్టర్ తుమ్మ ఉదయ్‌భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడుతాయని, ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్, గణిత, సాంఘీక సబ్జెక్టులకు సంబంధించి 120ఎగ్జిబిట్స్, ఫుడ్‌మేళ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఫన్నీగేమ్స్ కూడా నిర్వహించామని దాదాపుగా తొమ్మిది వందల మంది పేరెంట్స్ వచ్చి వారి చిన్నారులు ప్రదర్శించిన మోడల్స్‌ను తిలకించి అభినందించారని తెలిపారు. ఈసందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జైమోన్ థామస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థి సైన్స్‌పట్ల అవగాహన కలిగిఉండాలి

**-అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.నర్మద**

*జనగామ టౌన్, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త :*



ప్రతీ విద్యార్థి సైన్స్‌పై అవగాహన ఉండాలని, కొత్తకొత్త ప్రయోగాలు చేయాలని జనగామ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.నర్మద సూచించారు. జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నేషనల్ సైన్స్ దినోత్సవం సందర్భంగా బస్టాండ్ ప్రాంతంలోని శ్రీచైతన్య స్కూల్‌లో జరుగుతున్న సైన్స్‌డే కార్యక్రమాన్ని జనగామ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.నర్మద ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పాఠశాలలోని బాలబాలికలనుద్దేశించి మాట్లాడుతూ మీరు చేసిన సైన్స్ ప్రయోగాలు చాలా బాగున్నాయని, పిల్లలందరు కూడా సైన్స్‌డేను జరుపుకుంటున్నందుకు ఆనందం వ్యక్తంచేశారు. విద్యార్థులైన ప్రతీ ఒక్కరికి సైన్స్‌పై అవగాహన ఉండాలని, కొత్తకొత్త ప్రయోగాలు చేయాలని సూచించారు. అలాగే దేశాన్ని ప్రగతి బాటలో నడపాలంటే సైన్స్ అభివృద్ధి చెందాలని తెలియచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.ఇన్నారెడ్డి, ఎండి.అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరను అభినందించిన బోసురాజు, మహేష్‌గౌడ్

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త :*



గాంధీభవన్‌లో ఏఐసీసీ సెక్రటరీ ఇన్‌చార్జి బోస్‌రాజు అధ్యక్షతన నిర్వహించిన పీసీసీ జనరల్ సెక్రటరీల సమావేశంలో పీసీసీ జనరల్ సెక్రటరీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర పాల్గొన్నారు. మంగళవారం జరిగిన సమావేశం అనంతరం బోసురాజు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్‌తో ప్రత్యేకంగా సమావేశమై నియోజకవర్గంలోని పరిస్థితులపై క్లుప్తంగా వారితో చర్చించడం జరిగిందని ఇందిర తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నిర్వహించిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రను దిగ్విజయం చేసినందుకు గాను బోసురాజు, మహేష్‌గౌడ్ తనను అభినందించడంపట్ల హర్షం వ్యక్తంచేస్తున్నట్లు ఇందిర తెలియచేశారు.

## ఇసుకాసురుల దౌర్జన్యం

*జనగామ, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త :*

తన భూమినుంచి చెరువులోని ఇసుక తీయవద్దని చెప్పినందుకు ఇసుకాసురులు ఏకంగా దౌర్జన్యానికి పాల్పడిన సంఘటన సోమవారం రాత్రి జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామానికిచెందిన బాదితుడు కె.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. తన పంట భూమి సమీపాన ఇసుకను తీయవద్దని ఇసుకదందా చేపడుతున్న వారికి చెప్పడంతో వినిపించుకోకపోవడంతో శ్రీనివాస్‌పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులకు సమాచారం అందించినందుకు శ్రీనివాస్‌పై అదే గ్రామానికిచెందిన కొందరు ఇసుక వానయపారులు శ్రీనివాస్ ఇంటివద్దకు వెళ్లి దాడికి పాల్పడినట్లు, దీంతో శ్రీనివాస్ తలకు గాయాలు కావడంతో స్థానికులు, కుటుంబ సభ్యులుజనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా వైద్యులు చికిత్స నిర్వహించారు. శ్రీనివాస్ జరిగిన ఘటనపై జనగామ పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

## బాధిత కుటుంబానికి రెండులక్షల సెటిల్మెంట్ కాపీ అందచేత

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త :*



స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన తాళ్లపల్లి రాజేందర్ అనే ఎస్‌బీఐ ఖాతాదారుడు సంవత్సరానికి రూ.330తో ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమా ఇన్సూరెన్స్ చేసుకోవడం జరిగింది. దురదృష్టవశాత్తు రాజేందర్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందాడు. రాజేందర్ చేసుకున్న జీవన్‌జ్యోతి భీమా యోజన ఇన్సూరెన్స్‌కు సంబధించిన పాలసీ క్లెయిమ్ రూ.2లక్షల సెటిల్మెంటన కాపీని నామినీ అయిన మృతుడి భార్య తాళ్లపల్లి ఉషశ్రీకి స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్‌బీఐ మేనేజర్ శ్రీనివాస్ మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ స్వామి, అసిస్టెంట్ మేనేజర్ శైలజ, ఖాతాదారుల సేవాకేంద్రం నిర్వాహకులు దారం రాజు పాల్గొన్నారు.

## సైన్స్‌పట్ల మక్కువ పెంచుకోవాలి

*జఫర్‌గడ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :*



ప్రతి విద్యార్థి తప్పనిసరిగా సైన్స్‌పట్ల ఆసక్తిచూపాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు కూనూరు పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన సైన్స్ ప్రదర్శనను పరిశీలించారు. పాఠశాల సమావేశంలో హెడ్మాస్టర్ గణేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తప్పనిసరిగా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. మన నిజజీవితంలో సైన్స్‌యొక్క ఉపయోగాన్ని తెలియచేశ్రారు. విద్యార్థులచే వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అదేవిధంగా మండలకేంద్రంలో న్యూసైన్ పాఠశాలలో సైతం సైన్స్‌ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, ప్రతాప్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, వేణు, సుష్మిత పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త :*



ఎస్సీవర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను మోసం చేస్తున్న బీజేపీని బొందపెట్టాలని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి ఇన్మల నర్సయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చాడ ఏలియా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ఎస్సీవర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని, మేనేఫెస్టోలో కూడా పొందపర్చడం జరిగిందన్నారు. వందరోజులు కాదుకదా ఎనిమిదేళ్ల కాలయాపన చేస్తున్న మాదిగల శత్రువు బీజేపీకి తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. మార్చి 15న జరిగే రాష్ట్ర దిగ్బంధంలో మాదిగ ఉపకులాలు తమ సత్తాచూపిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో మాదిగ పల్లెల్లోకి రానీయకుండా బీజేపీ నాయకులను తరిమికొడతామన్నారు. కార్యక్రమంలో నలిమెల నాగరాజు, చింతల స్వామి, ఆరూరి శ్రీనివాస్, రడపాక ఆదాం, తాటికాయల హరికృష్ణ, గోవిందు, ఇసాక్, నీనన, జీవనన, మహేందర్ పాల్గొన్నారు.

## ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి

*జఫర్‌గడ్, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త :*



డాక్టర్ ప్రీతి మృతికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.షబానా అన్నారు. మంగళవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో నిరసన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ ప్రీతి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రీతి ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని సమాజంపట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని, అన్నిఅడ్డంకులు దాటుకుని సమాజానికి సేవ చేయాలనే పట్టుదలతో డాక్టర్ కాగలిగిందన్నారు. ఆరునెలల క్రితమే తనను వేధిస్తున్నటువంటి విషయం హెచ్‌వోడికి తెలిపిన వెంటనే చర్యలు తీసుకుని ఉంటే ఆమెచనిపోయేది కాదన్నారు.ప్రతీ కుటుంబానికి న్యాయం జరగాలంటే హైకోర్టు సిట్టింగ్‌జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని, ఆమెచావు కుకారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. ఐద్వ మండల కమిటీ సభ్యులు గుండవైన రోజా, రాజమ్మ, రాపర్తి లక్ష్మీ, వెంకటమ్మ,అనిత, రేణు, బక్క యాదమ్మ పాల్గొన్నారు.




## ఇసుక క్వారీల ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ

పలిమెల(కాటారం), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త




మండలంలోని పంకెనలో రెండు ఇసుక క్వారీల ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని పలిమెల మండలంలోని పంకెన గ్రామంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కూరాకుల స్వర్ణలత ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో ప్రజల అభిప్రాయాలను తీసుకున్నారు. ఈసందర్భంగా ప్రజలు మాట్లాడుతూ..ఇసుక క్వారీలు రెండు సొసైటీ వారికే అప్పజెప్పాలని అన్నారు. సొసైటీకి ఇస్తే నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని అధికారులకు తెలియజేశారు. ఒక క్వారీ 19.98హెక్టార్లు, 2వ క్వారీ 21.58టియస్ఎండిసి వారు తెలియజేశారు. పర్యావరణ శాఖ వారు మాట్లాడుతూ..ఇసుక తరలించే క్రమంలో రోడ్డుపై దుమ్ము రాకుండా నీరుపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి మాట్లాడుతూ..ఇసుక క్వారీలు మండలానికి రావడం శుభపరిణామం అన్నారు. ఉపాధి అవకాశాలు ఏదైనా మండలానికి చెందిన వారికే వచ్చే విధంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో పర్యావరణ అధికారి సునీత, ఎంపిపి బుచ్చక్క, జడ్పీటీసీ హేమలత, ఎంపిటీసీ కళ్యాణి, స్థానిక సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్, పిఏసిఎస్ ఛైర్మన్ తిరుపతయ్య, ఎన్జిఒ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చల్ల పరామర్శ

మల్హర్‌రావు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన శనిగరం పోచయ్య అనారోగ్యంతో బాధపడుతుండగ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం ప్యాక్స్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి మంగళవారం పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసి భరోసాగ నిలిచారు. వారివెంట కొండంపేట సర్పంచ్ అడ్డూరి కుమార స్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కొత్తపల్లిలో శానిటేషన్ స్థితిగతులపై సర్వే

కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ మిషన్ శిక్షణ రెండవ రోజులో భాగంగా కొత్తపల్లి గ్రామంలో ఫీల్డ్ ట్రైనింగ్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా విలేజ్ మ్యాప్ వేసి గ్రామంలో ఉన్న పరిస్థితుల గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా ఒకే గుంత ఉన్న మరుగుదొడ్డికి రెండు గుంతల విధానం గురించి, కమ్యూనిటీ సోప్‌సెట్ గురించి ప్రత్యక్షంగా టెక్నికల్ అంశాలను పాటిస్తూ వివరించారు. అనంతరం గ్రామంలో ఉన్న అన్ని గృహాలను సందర్శించి వారియొక్క శానిటేషన్ స్థితిగతుల గురించి సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు వెంకటేష్, నాగేందర్ రెడ్డి, ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రీతి మృతికి కారణమైన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



వైద్య శాస్త్రంలో పీజీ చేస్తున్న విద్యార్థి ప్రీతి మరణం పట్ల బిఎస్‌పి ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి అంబేద్కర్ చౌక్‌లో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. వైద్య విద్యార్థి ప్రీతి మరణానికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని బిఎస్‌పి నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కాటారంలో బిఎస్‌పి మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీని నిర్వహించారు. బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ రాజన్న, నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్, కాటారం మండల అధ్యక్షుడు రాజబాబు మాట్లాడుతూ..ప్రీతిని వేధించి మృతికి కారణమైన నిందితున్ని కఠినంగా శిక్షించాలని, ర్యాగింగ్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యయత్నం చేసుకున్న వైద్య పిజీ విద్యార్థిని ప్రీతి ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి మృతి చెందడం చాలా బాధకరమన్నారు. గిరిజన కుటుంబానికి చెందిన ప్రీతి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ప్రతిష్టాత్మకమైన వైద్యవిద్య చదువుతున్న విద్యార్థిపై సీనియర్ వైద్య విద్యార్థి సైఫ్ తనను వేధిస్తున్నారని పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని కేఎంసీ ప్రిన్సిపాల్ హెచ్ఓడిని సస్పెండ్ చేయాలని అన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను నియంత్రించలేని రాష్ట్ర వైద్యశాఖ, విద్యశాఖ మంత్రి మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాకతీయ మెడికల్ కళశాల పాలన అధికారులు సరైన పర్యవేక్షణ చేయకుండా ఏసీ గదుల్లో కూర్చుని మెడికలన కళశాల నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తున్న కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందించాలని, కుటుంబానికి సహాయ సాకారాలు అందించి అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిఎస్‌పి పక్షాన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రూబిన్, కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు ప్రశాంత్, ఎలీషా, శ్రీకాంత్, బిఎస్‌పి నాయకులు వాసంపెల్లి వేణు, బీరెల్లి మహేష్, రమేస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు లంచం ఇవ్వొద్దు

**-మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-మల్హర్‌లో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ**

మల్హర్‌రావు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ పథకంను లబ్ది పొందేందుకు ఎవరూ కూడా దళారులకు, అధికారులకు ఎలాంటి లంచం ఇవ్వవద్దని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కళ్యాణలక్ష్మీ పథకంలో భాగంగా మండలంలోని తాడిచర్లలో 9, అన్‌సాన్‌పల్లిలో 1, చిన్నతూండ్లలో 4, కొండంపేటలో 6, మల్లారంలో 2, నాచారంలో 4, పెద్దతూండ్లలో 1, వల్లెంకుంటలో 1, మండలంలో మంజూరైన 28కళ్యాణలక్ష్మీ చెక్కులను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావుతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఇటీవల తాడిచర్లలో మృతి చెందిన పలు మృతుల కుటుంబాలను పరామర్శించి,ఆ ర్థిక సహాయం అందజేశారు. జడ్పీటీసీ అయిత కోమల-రాజిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ సరిత, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, సర్పంచ్ శనిగరం రమేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, నాయకులు చంద్రయ్య, చంద్రగిరి అశోక్ పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. విద్యార్థుల నూతన ఆవిష్కరణలు, ఎగ్జిబిట్లను తల్లిదండ్రులు, గ్రామస్థులు, ప్రముఖులు తిలకించి అభినందించారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈసందర్భంగా ఆదర్శ విద్యాసంస్థల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. శాస్త్ర సాంకేతికతను మంచి పనులకు వినియోగించుకోవాలన్నారు. సైన్స్ ఆధారంగా దేశ ప్రగతిలో చోటు చేసుకుంటున్న మార్పులు గమనించి విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదర్శ విద్యా సంస్థల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు బిప రావు, అనిష్, వెంకట్రాజం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కస్తూరిబాలో : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కేజీబివి కాటారం బాలికల పాఠశాలలో సివి రామన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ చల్ల సునీత పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. పిల్లలు పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయం గురించి సాయిశరణ్య బృందం నాటకాలు ప్రదర్శించారు. చల్ల సునీత రచించిన సివి రామన్ పాటని తెలుగు ఉపాధ్యాయురాలు సరిత ఆలపించారు. సైన్స్ ప్రయోగాలు నిర్వహించారు ఇందులో భాగంగా బయోగ్యాస్ ఉపయోగం ఆర్కిమెడిస్ ప్రయోగం మైక్రోస్కోప్ వివరణ మండుటకు ఆక్సీజన్ ఇలా అనేక ప్రయోగాలను ప్రదర్శించారు. సైన్స్ బొమ్మలను రంగులతో గీశారు. క్విజ్, వాస్యరచన పోటీలను నిర్వహించారు. శాస్త్రవేత్తల గురించి పాటలు పాడారు. సైన్స్‌కి సంబంధించిన పాటలపై నృత్యాలు చేశారు. నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగాల గురించి ప్రిన్సిపాల్ సునీత ఉపన్యాసం ఇచ్చారు. రామన్ ఎఫెక్ట్ గురించి ఉపాధ్యాయురాలు నళిని మాట్లాడారు. ఈకార్యక్రమంలో విజయ, నళిని, శ్రీమాత, సహన, శోభారాణి, దేవేంద్ర, సరిత, జ్యోత్స్న, పద్మ, నవ్య, శ్రీలత, రాజమణి, శ్రీవాణి, లక్ష్మీ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల బాలురలో: కాటారం మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థుల సందర్శనార్థం వివిధ సైన్స్ ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రసంగిస్తూ భారతీయ శాస్త్రవేత్తల సేవలను కొనియాడారు. నోబెల్ పురస్కార గ్రహీత సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ గురించి తెలియజేశారు. కళశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, జె.శ్రీలత, సైన్స్ ఉపాధ్యాయులు కె.సంధ్యారాణి, కె.రాజయ్య, బి.శ్రవణ్, ఆర్.సంతోష్, టి.గోపాలకృష్ణ, టి.నాగేశ్వరరావు, ఈ.రాజేశ్వర్ పాల్గొన్నారు.

# ఓటమి భయంతో ఎన్నికలు నిర్వహించని ప్రభుత్వం

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేటీకరణ విరమించాలి**

**ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం**

**ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్**



*భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

సింగరేణి పరిశ్రమలో ఓడిపోతామనే సింగరేణి పరిశ్రమలో గుర్తింపు సంఘం ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించటం లేదని ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి బి జనక్ ప్రసాద్ అన్నారు. జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా భూపాలపల్లికి వచ్చిన బి జనక్ ప్రసాద్‌ను మంగళవారం సింగరేణి అతిథి గృహంలో భూపాలపల్లి ఏరియా బ్రాంచీ కమిటీ ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెలలో డీల్లీలో జరిగిన ఆలిండియా ఐఎన్‌టియుసి ప్లీనరీకి దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన సుమారు 10 వేల మంది ప్రతినిధులు హాజరు కావటం జరిగిందన్నారు. ఈ ప్లీనరీలో 14 తీర్మానాలు చేయటం జరిగిందని, అందులో ప్రధానంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రవేటీకరణకు వ్యతిరేకంగా పోరాట కార్యక్రమాలు చేపట్టాలని, దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ, అంగన్‌వాడీ, మహిళా కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని కోరారు. 75 ఏళ్ల చరిత్రలో పబ్లిక్ సెక్టార్‌లో ఉన్న సంస్థలను ప్రవేటీకరణ చేస్తున్నారని, ఇందుకు వ్యతిరేకంగా పోరాట కార్యక్రమాలు ముమ్మరం చేయాలని తీర్మాణం చేయాలని నిర్ణయం తీసుకోవటం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను గాడిలో పెట్టిన క్రమంలో గత 10 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం ప్రవేట్ సంస్థలకు అప్పగించటం కోసం రంగం సిద్ధం చేస్తుందని అన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు అన్ని కార్మిక సంఘాలను సమన్వయం చేసి ఆందోళన చేపట్టాలని తీర్మాణం చేయటం జరిగిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థ 22 ఏళ్లుగా లాభాల బాటలో పయనిస్తుండగా కేంద్రంలోని మోడి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేటీకరణ చేయలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థకు పలు విద్యుత్ రంగ సంస్థలు బకాయి పడగా ఎందుకు చెల్లించటం లేదని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వం చెల్లించుటకు సహకరించటం లేదని ఆరోపించారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం దేశంలోని బొగ్గు బ్లాకులను ప్రవేటీకరణ కోసం బిల్లు పెట్టగా తెలంగాణకు చెందిన టిఆర్ఎస్ ఎంపిలు మద్దతు పలకటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. లాభాలతో నడుస్తున్న సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, సంస్థ మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున రక్షించుకోవాల్సి న బాధ్యత సింగరేణి కార్మికులపై ఉందన్నారు. సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు ఓడి పోతామనే భయంతో తెలంగాణ సర్కార్ జాప్యం చేస్తుందని, తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేంద్ర, బ్రాంచీ కమిటీ నాయకులు ధర్మపురి, పసునూటి రాజేందర్, జోగ బుచ్చయ్య, రఘుపతిరెడ్డి, మదుకర్‌రెడ్డి, హుస్సే న్, శంకర్, వేణుగోపాల్, లక్ష్మినారాయణ, క్రిష్ణ, గట్టురాజు, బంది శ్రీనివాస్, కోంరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కంటి వెలుగు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**-జెడ్పీటిసి గొర్రె సాగర్**

*చిట్యాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



అంధత్వాన్ని నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి గొర్రె సాగర్ కోరారు. మండలంలోని బావుసింగ్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఇద్దరు బాధితులకు రూ 80వేల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దామరబోయిన నారాయణరావు ఏపిఎం మంజుల చెక్ పవర్ సభ్యుడు అజ్మీర కిరణ్ నాయక్ నాయకులు మెరుగు సదానందం నాగలత సమ్మయ్య వైద్యురాలు మహేశ్వరి ఆశ వర్కర్లు పంచాయితీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటి బడ్జెట్ సమావేశం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి బడ్జెట్ సమావేశం 2023=24 మంగళవారం మున్సిపాలిటి సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంకు చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి అద్యక్షత వహించగా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, కమీషనర్ పూజారి అవినాష్, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గౌరవ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అంచనా వ్యయం 2654.51 లక్షలు కాగా వ్యయం 2654.51గా నిర్ణయం తీసుకున్నారు. మున్సిపాలిటి సాధారణ నిధుల ద్వారా అంచనా ఆదాయం 856.29 లక్షలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల గ్రాంట్ల ద్వారా అంచనా ఆదాయం 1778.22 లక్షలు, గ్రీన్ బడ్జెట్ అంచనా ఆదాయం 118.80 లక్షలు, వివిధ రకాల డిపాజిట్లు లోన్లు ద్వారా ఆదాయం 20.00 లక్షలు అన్ని కలుపు కొని 2654.51 లక్షలు వ్యయంగా సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

# రూ.2.30 లక్షల విలువ గల సైన్స్ ఇన్స్ట్రుమెంట్స్ పంపిణీ

*చిట్యాల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మండలంలోని జూకల్ హై స్కూల్‌కు జెడ్పిటిసి గొర్రె సాగర్ రూ.2.30 లక్షల విలువల గల సైన్స్ ఇన్స్ట్రుమెంట్స్ పంపిణీ చేశారు. జాతీయ సైన్స్ ఇన్స్ట్రుమెంట్స్ పంపిణీ చేశారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించి, సైన్స్ పై ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, బహుమతులను అందజేశారు. జిల్లా పరిషత్ నిధుల నుండి పాఠశాలకు సైన్స్ ఇన్స్ట్రుమెంట్స్ అందజేయడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు జెడ్పిటిసి గొర్రె సాగర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపిటిసి జంబుల తిరుపతి, ఏఎంసి చైర్మన్ రమేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం

*కోల్‌బెల్ట్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాలను మంగళవారం ఏఐటియుసి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు అబ్దుల్ ఆసీఫ్‌పాష, ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి, నాయకులు నవీన్‌కుమార్, నారాయణమూర్తి, రామన్న, తిరుపతి, తిరుపతిరెడ్డి, చంద్రయ్య, నాగేంద్రబాబు, సమ్మిరెడ్డి, రాజు, టి శ్రీనివాస్, రమేష్, రాములు, జి శ్రీనివాస్, సదయ్య, చంద్రమౌళి, రాజేందర్, రాజయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పర్సనల్ మేనేజర్ తుకారాంకు డీజీఎంగా పదోన్నతి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



భూపాలపల్లి సింగరేణి ఏరియాలో పర్సనల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న అజ్మీర తుకారాంకు డీజీఎంగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా మంగళవారం పర్సనల్ విభాగంకు చెందిన ఉద్యోగులు సంజీవ్, బేతి యాదగిరి, రవి, పల్లవి, పర్స శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# రేవంత్‌రెడ్డి యాత్రకు అపూర్వ స్వాగతం

**ఫ్లెక్సీలపై రగడ**

**బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఘర్షణ**

**కాంగ్రెస్ నాయకుల నిరసన**

**పట్టణంలో ఉద్రిక్తత**

*భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



టీపీసీసీ అద్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్ర మంగళవారం భూపాలపల్లి పట్టణంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మంగళవారం కేటికే 5వ గని వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడగా సింగరేణి కార్మికుల నుండి అపూర్వ స్పందన లభించింది. నాయకులు, కార్యకర్తల నినాదాలతో గని వాతావరణం మారుమ్రోగింది. అనంతరం కాసీంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డెన్ వద్ద విద్యార్థులతో మటామంతి నిర్వహించారు. అనంతరం కాసీంపల్లి నుండి యాత్ర ప్రారంభమైన యాత్ర సెగ్గెంపల్లి, జంగేడు, రాంనగర్, ఎల్‌బినగర్, లక్ష్మినగర్, రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు సాగుతుంది. రాజీవ్‌గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు రేవంత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇదిలా ఉండగా ఇటీవల తెలంగాణ మంత్రుల పర్యటన సందర్భంగా అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వద్ద రేవంత్‌రెడ్డికి సంబందించిన కట్‌అవుట్‌లు, ఫ్లెక్సిలను ఏర్పాటు చేసే క్రమంలో వివాదం నెలకొంది. రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసే క్రమంలో బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు అడ్డుకున్నారు. దీంతో రెండు పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనగా ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. ఇరు వర్గాలకు చెందిన నాయకులు బాహాబాహీకి దిగి ఆయా పార్టీలకు నినాదాలు చేశారు. పోలీసులు ఇరు వర్గాలను శాంతింప చేసేందుకు ప్రయత్నాలు చేసినప్పటికి నాయకులు, కార్యకర్తలు పరస్పరం ఘర్షకు దిగారు. కొద్ది సేపు అంబేద్కర్ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా శాంతించని కాంగ్రెస్ నాయకులు తమ నాయకుని ఫ్లెక్సిలను ఏర్పాటు చేసే క్రమంలో బిఆర్ఎస్ నాయకులు అడ్డుకొవటాన్ని నిరసిస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**మహబూబాబాద్ రూరల్, ,ప్రభాతవార్త:** విద్యార్థులు దేశభవిష్యత్తుపై ఆలోచన చేసి అందుకు అనుగుణంగా ముందుకు సాగాలని సర్పంచ్ షఫియుద్దిన్ అన్నారు. మంగళవారం మండలంలోని బామాండ్లపల్లి లక్ష్మిపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చదువుపట్ల శ్రద్ధ చూపి భవిష్యత్తుపై ఆలోచన చేయాలని, మేధావులను ఆదర్శంగా తీసుకొని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు భద్రునాయక్, విద్యాకమిటీ ౘైర్మన్ సుమన్, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



-మాధాపురంలో..

మండలంలోని మాధవాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ.. పాఠశాలు ప్రయోగశాలగా మార్చి బాలమేధావులను తయారు చేస్తే రాబోయే తరాలవారికి శాస్త్రవేత్తలను అందించినవారం అవుతామన్నారు. దేశం, ప్రపంచంలో విశ్వగురుస్థానాన్ని పొంది తన వైభవాన్ని చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, కె.సుజాత, ఎన్.దుర్గయ్య, డి.శేఖర్, వి.రవీందర్, సౌభాగ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతికి మృతి కారకులైనవారిపై చర్యలు తీసుకోవాలి



**కురవి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** సమాజంలో మహిళల పట్ల రోజురోజుకు హత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఇలాంటి సమయంలోనే ఇటీవల వరంగల్ కెఎంసి కళాశాలకు చెందిన సైఫ్ ర్యాంగిగ్‌కు, వేదింపులకు పాల్పడ్డ వ్యక్తి సైఫ్‌ను ప్రజాకోర్టులోనే ఉరితీయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ రమేష్ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని తాట్యతండాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెడికో ప్రీతి మృతికి సంతాపంగా కోవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ రమేష్,తండా వాసులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ కలెక్టరేట్‌కు మొదటి బహుమతి



**మహబూబాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో గార్డెన్ విభాగంలో 7వ గార్డెన్ ఫెస్టివల్, ఫస్ట్ అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్-2023లో మహబూబాబాద్ కలెక్టరేట్ క్యాంపస్ మొదటి బహుమతిగా అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పచ్చదనం ఉట్టిపడే ఉద్యానవనం. వాటర్ ఫాల్స్ అందమైన ఆకృతుల రకరకాల మొక్కలు, పూలమొక్కలు ప్రకృతి సోయగానికి అద్దం పడుతున్నాయన్నారు. జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పార్కును తనదిగా భావించి ప్రకృతికి దగ్గరగా రమణీయతను ఉట్టిపడే విదంగా తీర్చిదిద్దారనా3న్నరు. ఇందులో కలెక్టర్ కార్యాలయ ఏజెన్సీ పాత్ర కూడా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కీర్తిని మరింతగా ఇనుమడింపజేసినందుకు ఉద్యానవనశాఖ అధికారిని ప్రత్యేకంగా అభినందింఆచరు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

## మీసేవా నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**మరిపెడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**



మీసేవా కేంద్రం నిర్వహకులు ప్రభుత్వ నియమనిబందనలను తప్పక పాటించాలని తహశీల్దారు పి.రాంప్రసాద్ అన్నారు. మంగళవారం మీసేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దేశంలోని ప్రజలందరికి సంబందించిన అన్ని రకాల దృవపత్రాలు ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారానే కొనసాగుతాయన్నారు. ప్రజల సౌకర్యార్థం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబందనలకు లొబడి రుసుములు తీసుకోవాలని అధికంగా వసూలు చేస్తే అట్టి కేంద్రాలను సీజ్ చేస్తామని తెలిపారు. ప్రజలకు మీసేవా కేంద్రాల ద్వారా ఎలాంటి అసౌకర్యం కలిగినా తమకు పిర్యాదు చేయాలన్నారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఫొన్‌లోనే ఆస్థిపన్ను చెల్లింపు

**మహబూబాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** ఇక నుండి పన్నుచెల్లింపుదారులు తమ ఇంటి నుండే ఫొన్ ద్వారా చెల్లించే సౌకర్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని మహబూబాబాద్ మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మీ యొక్క ఆస్థిపన్నులు ఇక నుండి మీ మోబైల్‌లో ఫొన్‌పే, గుగుల్‌పే,పేటియం,అమెజాన్ వంటి సర్వీసెస్‌లలో పే బిల్స్ యందు తెలంగాణ మున్సిపాలిటిస్ అని క్లిక్ చేసి చెల్లింపులు చేసుకోవచ్చని అన్నారు. పురపాలక సంఘం యందు ఆస్థిపన్ను సమస్యలను పరిష్కరించుటకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడమైందని పెర్కొన్నారు. అందులో ఇల్లు ఉండి ఆన్‌లైన్‌లో ఎంట్రీలేకపోవడం, ఇంటి పన్ను ఎక్కువగా వచ్చినా, డబుల్ అస్సెస్‌మెంట్ అయినా, ఆన్‌లైన్‌లో పేరు తప్పుగా నమోదు అయినా, రిజిస్ట్రేషన్ పూర్తి అయినా ఇంటిపేరు మార్పిడి చేసుకోకపోవడం, కొత్త ఇంటినెంబర్ పొందడం, కూలిపోయిన ఇంటికి పన్ను తొలగించడం వంటి సమస్యలను ఈ కౌంటర్‌లో ఈ.స్వామిని సంప్రదించాలని అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగియనుండడంతో ఆస్థిపన్నులు, నల్లాపన్నులు, ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.

## డాక్టర్ ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి




**మహబూబాబాద్,నెహ్రూసెంటర్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** డాక్టర్ ప్రీతినాయక్ మృతికి కారకుడైన సైఫ్‌ను కఠినంగా శిక్షించి ర్యాగింగ్‌ను అంతమోందించాలని పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన అనసూయ డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో నిందితుడు సైఫ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాలేజీలలో విద్యార్థినులపై ర్యాగింగ్ పేరుతో వికృత చేష్టలు జరుగుతున్నా వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కాలేజీలలో ర్యాగింగ్ పేరుతో జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ రజిత, మంద పద్మ, ఎండి కవిత, జయలచ్చక్క, కళ్యాణి,కవిత,రమ, దుర్గ, భూక్య పద్మ,విజయ పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలి

**మహబూబాబాద్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, రైతుసంఘం పట్టణ కార్యదర్శి దేవత్ హేమానాయక్‌లు అన్నారు. మంగళవారం తెలురి వీరభద్రం, ఆనంద్‌ల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు దేశాన్ని అన్ని రంగాల్లో దిగజార్చుతున్నాయని విమర్శించారు. ఆకలి దరిద్రం, నిరుద్యోగం దేశాన్ని విలయతాండవం చేస్తున్నాయని, రైతువ్యతిరేక చట్టాలను సంవత్సరకాలం పోరాడి తిప్పికోట్టారన్నారు. ఈ నెల 17న జరిగే బస్సు జాతను కార్మికులు, కర్షకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సులో నాయకులు గుండు సురేష్,అలివేలు,లక్ష్మణ్,చారి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## విద్యార్థులు కాలయాపన చేయకూడదు -సమయం లేదు.. కష్టపడి చదవాలి



**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** పదొవ తరగతి పరీక్షలకు సమయం లేదని ఈ కొద్ది సమయంలోనే విద్యార్థులు కష్టపడి చదవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అన్నారు. మంగళవారం మండలంలోని అమనగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రత్యేక తరగతులను తనిఖీచేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రుచితో కూడిన నాణ్యమైన భోజనాలను అందించాలని, పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు కేవలం నెలరోజులు మాత్రమే ఉందని ఇప్పటి నుండే ఎలాంటి ఆలోచనలు చేయకుండా చదువుపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతిరోజు పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాద్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి, ఉపాద్యాయులు వెంకన్న,కవిత,తండ సదానందం, రమేష్,జనార్ధన్, బాలాజి, యుగేందర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## దశలవారిగా అన్ని ప్రాంతాల అభివృద్ధి



**డోర్నకల్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** దశలవారిగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని మున్సిపల్ ౘైర్మన్ వాంకుడోతు వీరన్న అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన నిధులతో పనులను ప్రారంభించడం జరుగుతుందని, ప్రజల సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ౘైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే




**డోర్నకల్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:** ప్రజలు పోరాడి సాదించుకున్న స్వరాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలన సాగుతుందని రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని డోర్నకల్ నియోజకవర్గ ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశపు ఇంచార్జ్ ఈ వి రమేష్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ పేరుకే నియోజకవర్గ కేంద్రం అని ఇప్పటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇక్కడ అమలు కావడంలేదని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్టాండ్‌తోపాటు ఇతర సౌకర్యాలు లేక దూరప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు నగేష్, నాయకులు ఎస్‌కె రహిమ్, ఉపేందర్, గణేష్, సుదర్శన, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం

*దంతాలపల్లి, ఫిబ్రవరి28, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో బారతీయ జనతాపార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని బీజేపీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజాగోస బీజేపీ భరోసా యాత్రలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న 14,15వ వార్షిక ఫైనాన్స్ నిధుల ద్వారానే గ్రామాలు అభివృద్ధి



చెందుతున్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాయ మాటలతో కలం వెల్లబుచ్చుతుందన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యానాయక్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలన్నారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా డోర్నకల్ నియోజకవర్గంలో కాషాయజెండా ఎగురవేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు గుగులోతు లక్ష్మణ్‌నాయక్, తాడ పూర్ణచందర్‌రెడ్డి, ఉమేష్‌యాదవ్, సరెడ్డి రాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బువ్వైనా పెట్టండి, జీతమైన ఇవ్వండి : సిఐటియు

**-జిపి కార్మికులు ఖాళీ విస్తారాకులతో నిరసన**

*నెల్లికుదురు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



గత 6నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలను ప్రభుత్వం ఇవ్వడం లేదని, దీనితో కార్మికుల కుటుబాలకు పూట గడువడమే కష్టమౌతున్నందున ప్రభుత్వం కనీసం అన్నమైన పెట్టండని, లేని యెడల జీతాలైన ఇవ్వాలని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఖాళీ విస్తారారులతో మంగళవారం బిక్షాటనతో నిరసన తెలుపుతూ ఎంపిడిఓ శేషాద్రీకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు మాట్లాడుతూ.....గ్రామాల్లో పారిశుద్య కార్మికుతోటి చెత్తాచెదారం మురికి కాలువలను దుర్వాసన వస్తున్న ఓర్చుకుని శుభ్రం చేస్తు, గ్రామాన్ని గ్రామప్రజలను ఆరోగ్యవంతంగా ఉంచుతున్న కార్మికులకు ప్రభుత్వం జీతాలు చెల్లించకుంటే వాటి కుటుంబాల పరిస్దితి ఏమిటని ప్రశ్నించారు ? ప్రభుత్వం జిపి కార్మికుల శ్రమను దోచుకుంటుందని కానీ శ్రమకు తగ్గ ఫలితం లేదన్నారు. జిపి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, రూ. 26వేల వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం జిపి కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నెలనెల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్దఎత్తున కార్మికులను సమీకరించి పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, యాకయ్య, వెంకన్న, నర్సయ్య, రేణుక, వెంకటమ్మ, ఎచ్ మల్లయ్య, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి పరీక్షలు చేయించుకోవాలి

*దంతాలపల్లి, ఫిబ్రవరి28, ప్రభాతవార్త*



మండలంలోని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని దొనకొండ గ్రామ సర్పంచ్ చొప్పరి ఉప్పలయ్య, డాక్టర్ అనూషలు అన్నారు. మంగళవారం మండలంలోని దొనకొండ గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని రూపొందించారన్నారు. ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొన్నం సోమయ్య, చలపతి, సుభద్ర, అనూష, బబ్లు, స్వర్ణలత, సుజాత, సమత, స్వరూప, నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చొరువతోనే దేవాలయ అభివృద్ధి

*నర్సింహులపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



తెలంగాణ ఏర్పడిన తరువాతనే ముఖ్యమంత్రి చొరువతో దేవాలయాల అభివృద్ధి జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగ్రామం ఉగ్గంపెల్లిలో మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 5 నుండి, 09 మార్చి వరకు నిర్వహించబడే బ్రహ్మోత్సవాలకు సంబందించిన గోడపత్రికను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. మార్చి 07న నిర్వహించే స్వామి వారి కళ్యాణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి విజయవంతం చేయాలని ఆలయ చైర్మెన్ బొల్లం రమేష్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.....దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ విశేష కృషిచేస్తున్నారన్నారు. యాదగిరిగుట్టలాంటి పుణ్యక్షేత్రాలను వెలుగులోకి తెచ్చిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వేణు, జెఎ మార్క శేఖర్, పాలకవర్గ సభ్యులు తాడబోయిన వీరన్న, వీరునాయక్, ప్రధాన అర్చకులు నందనాచార్యులు, రాంబాబు, కొదునూరి వెంకన్న, కొండ్రెడ్డి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసిల ఆత్మబంధువు బియ్యాల పాపారావు

*మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



ఆదివాసీల ఆత్మభందువు బియ్యాల పాపారావు అని డోలి సత్యనారాయణ, ఎన్ వెంకట్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో బియ్యాల పాపారావు వర్దంతి కార్యక్రమాన్ని కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ....ఉమ్మడి వరంగల్ జిల్లాలో బియ్యాల పాపారావు ఉన్నత విద్యను అభ్యసించి,ప్రొఫేసర్‌గా విధులు నిర్వహిస్తునే తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక తెలంగాణగా ఏర్పడాలని ఉద్యమ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళిన వ్యక్తి బియ్యాల పాపారావు అని కొనియాడారు. ఆదివాసుల స్దితిగతులను ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి వారి అభ్యున్నతికి విశేష కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకన్న, కోశాధికారి పట్టాభి లక్ష్మయ్య, సలహాదారులు శ్రీనివాస్, పరమాత్మచారీ, విష్ణువర్దన్, సుధాకర్, రాము, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రాంబాబు, బద్రు, లాలు నాయక్, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రీతి మృతి కారకులను శిక్షించాలి

*నెల్లికుదురు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



గిరిజన బిడ్డ మెడికో విద్యార్దిని దారవత్ ప్రీతి మృతికి కారుకులైన వారిపై తక్షణమే ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టి శిక్షించాలని జాతీయ మాల మహానాడు పోలీట్ బ్యూరో అధ్యక్షులు అశోద బాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాటాడుతూ....డాక్టర్ ప్రీతి మృతిపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇకనైనా పక్షపాత వైఖరిని మార్చుకుని డాక్టర్ ప్రీతి మృతిపై నిష్పక్షపాత ధర్యాప్తుకు అదేశించి, సత్వర న్యాయాన్ని అందించడంతోపాటు కారకున్ని వెంటనే శిక్షించాలన్నారు. ప్రీతిది ఆత్మహత్య కాదని, ముమ్మాటికి హాత్యేనని అమే కుటుంబ సభ్యులు అరోపిస్తున్నారన్నారు. ఈ నేపద్యంలో ప్రీతి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. చేస్తున్నామన్నారు.

## గుడంబా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

*నర్సింహులపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఎవ్వరైనా గుడంబాను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని తొర్రూరు ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని డిప్యూటి కమీషనర్ వరంగల్ ఆదేశాల మేరకు సిబ్బంది ఆధ్వర్యంలో రూప్లాతండ, రామన్నగూడెం, కౌంసల్యదేవిపల్లి దాడులు నిర్వహించి 5గురిని అదుపులోకి తీసుకుని తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై శ్రీనివాస్, పోలీసులు మధూకర్, రబ్బాని, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు

*పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :*



పెంచికల్‌పేట్ మండలంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాల్య వివాహాలు జరుగుతున్నట్లు ముందస్తు సమాచారం అందించడంతో మంగళవారం రోజున మండలంలోని ఎల్కపల్లి, బొంబాయిగూడ గ్రామ పంచాయతీలలోని పలు కుటుంబాలలోని పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇంచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణకు ముఖ్యమైన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని, బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి వారికి అవగాహ కల్పించారు. బాల్య వివాహాల నియంత్రణకు దాదాపు వివాహానికి ముందే ఆపేందేకు చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాల్య వివాహాలు జరగడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నందున గ్రామ స్థాయిలో పనిచేసే అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, వారి ఆరోగ్యంపైన అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే సమాచారాన్ని నేరుగా తెలుపడానికి 1098 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, చైల్డ్‌లైన్ ప్రొటెక్షన్ ఆఫీసర్, చైల్డ్ లైన్ కౌన్సిలర్ ఝాన్సిరాణి, సీడిపిఓ విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హసినా, ఏడబ్ల్యూటీఎస్ బామిని శ్రీలత, కమలదేవి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కారోబార్, శ్రీకాంత్, ఆశావర్కర్, రాజేశ్వరి, తదిరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకే పరిమితమైన ప్రజావేదిక

## అభ్యంతరాలపై రికవరీకి ఆదేశాలు

## రాత్రి 2 గంటల వరకు జరిగన సమీక్ష

*గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులపై జరిగిన సామాజిక తనిఖీకి సంబంధించి నిర్వహించిన మండల స్థాయి ప్రజావేదిక సంబంధిత ఉద్యోగులకే పరిమితమైపోయింది. రెండు రోజుల పాటు రాత్రి పొద్దుపోయే వరకు ఈ ప్రజావేదిక నిర్వహించగా ఆడిట్ బృందాల అభ్యంతరాల ప్రకారం గుర్తించిన అవకతవకలకు సంబంధించి రూ.2.80 లక్షల రికవరీకి అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ప్రజావేదిక తుది జాబితాకు సంబంధించి వివరాలను అధికారులు మీడియాకు అధికారికంగా సమాచారం ఇచ్చే ప్రయత్నం చేయకపోవడంతో స్పష్టమైన వివరాలు బయటకు రాలేదు. మండలంలో 2019 జనవరి నుండి 2022 మార్చి వరకు రూ.20.50 కోట్లతో చేపట్టిన వివిధ రకాల పనులపై వారం రోజుల పాటు గ్రామాలలో నిర్వహించిన 13వ విడత సామాజిక తనిఖీ అనంతరం ఆడిట్ బృందాల అభ్యంతరాలపై మండల స్థాయి ప్రజావేదిక నిర్వహించారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఈనెల 26, 27 తేదీల్లో నిర్వహించిన ఈ ప్రజావేదికకు డిఆర్‌డిఓ సన్యాసయ్య హాజరై సమీక్షించారు. అయితే ప్రజావేదికకు ఒకరిద్దరు ప్రజాప్రతినిధులు, కొందరు సర్పంచ్‌లు మినహా ఉపాధి కూలీలు కూడా హాజరు కాకపోవడం గమనార్హం. రెండు రోజుల పాటు జరిగిన వేదికలో ఇజిఎస్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు, మరోవైపు ఆడిట్ బృందాలకు సంబంధించిన వారు మాత్రమే కనిపించారు. మండలంలోని 39 గ్రామపంచాయతీలలో జరిగిన పనులపై ప్రజావేదికలో ఆడిట్ బృందాలు అనేక అభ్యంతరాలు డిఆర్‌డిఓతో పాటు వేదికపై ఉన్న అధికారుల దృష్టికి తీసుకురాగా వారు పంచాయితి కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. గుర్తించిన అవకతవకలు, పొరపాట్లు, నిధుల దుర్వినియోగానికి సంబంధించి గ్రామపంచాయతీల వారిగా మొత్తం రూ.280700లు రికవరీలు, పెనాలిటీల రూపంలో పంచాయతి కార్యదర్శులు, ఇజిఎస్ టిఎలు, సిఓలు, ఇసి, ఎపిఓలకు విధించినట్లు తెలిసింది. ఇందులో అత్యధికంగా గాజులగట్టు జిపికి రూ.40244, రాములుతండా జిపికి రూ.23065లు విధించినట్లు సమాచారం. అయితే ఆ తర్వాత చేపట్టే పర్సనల్ హియరింగ్‌లో ఈ మొత్తంలో కొంత తగ్గింపులు జరిగే అవకాశం ఉన్నట్లు కూడా తెలుస్తున్నది. మొదటిరోజు ప్రజావేదికలో 14 పంచాయతీల హియరింగ్ మాత్రమే జరగడంతో ఆ తెల్లవారి మిగిలిన పంచాయతీలను పూర్తి చేసేందుకు రాత్రి 2 గంటల వరకు అధికారులు ప్రజావేదికను కొనసాగించారు. మొత్తానికి మండలంలో ఉపాధిహామీ పనులపై నిర్వహించిన 13వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఉద్యోగుల వేదికగా కొనసాగింది.

# కాంగ్రెస్ పార్టీని నిందించడం అవివేకం

*ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్*



కాంగ్రెస్‌పార్టీ దిక్కుమాలిన పార్టీ అని కెటిఆర్ నిందించడం ఆయన అవివేకానికి నిదర్శనమని టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్ ధ్వజమెత్తారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో జరిగిన టిఆర్ఎస్‌పార్టీ బహిరంగ సభలో కెటిఆర్ కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీని నిందించడం మూర్ఖత్వమన్నారు. సుధీర్ఘ చరిత్ర కలిగిన పార్టీని విమర్శించే స్థాయి కెటిఆర్‌కు, కెసిఆర్‌కు లేదని అన్నారు. దేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కా ంగ్రెస్ పార్టీ విస్తరించి ఉందని, ప్రతి గ్రామంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారని అన్నారు. తెలంగాణ దాటితే దిక్కులేని పార్టీగా ఉన్న పార్టీ నాయకులు కాంగ్రెస్‌పార్టీని విమర్శించడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్‌పార్టీని విమర్శించే వయసు కెటిఆర్‌కు లేదన్నారు. తెలంగాణ కోసం ఢిల్లీకి వెళ్లి సోనియాగాంధీ ముందు మోకరిల్లిన నాడు కాంగ్రెస్‌పార్టీ గురించి తెలియదా అన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం లేదని, కెసిఆర్ లేదని అన్నారు. తెలంగాణ ప్రాంత విద్యార్థుల బలిదానాలు చూసి చలించిన సోనియమ్మ నాడు కనికరిస్తేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ అమరుల సమాధులపై అధికార పీఠమెక్కిన మీకు కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణాలో గెలిపించాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోరడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ పట్ల అనుచితంగా మాట్లాడిన కెటిఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు క్షమాపణ చెప్పాలన్నారు.

## ప్రతి ఒక్కరు జన సేనలో సభ్యత్వాన్ని సధ్వినియోగం చేసుకోండి

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:*



జన సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవణ్ కళ్యాణ్‌ను, జనసేన పార్టీని నమ్మిన ప్రతి ఒక్కరు జన సైనికుడికి అండగా ఉండేందుకు జన సేన పార్టీ క్రియా శీలక సభ్వత్యం భద్రమైన అవకాశమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సభ్యత్వం పొంది సధ్వినియోగం చేసుకోవాలని జన సేన పార్టీ పవణ్ అన్నారు. మంగళవారం జనసేన పార్టీ యూత్ లీడర్ ఇంచార్జి కొండగొర్ల సాయిఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా పవణ్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం పొందిన వారికి ప్రమాద భీమా కింద రూ. 50 వేలు అందింస్తుందని తెలిపారు. సభ్యత్వం పొందడానికి ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డు, పాస్‌ఫోర్ట్ సైజ్‌ఫోటో, పర్మినెంట్ ఫోన్ నెంబర్ అవసరమవుతుందని తెలిపారు. ఇప్పటి వరకు జన సేనపార్టీలో సభ్యత్వం పొందిన వారు సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పవణ్ కళ్యాణ్, నాగరాజు, సయిద్, భరత్‌లు పాల్గొన్నారు.

## శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానంతో ఎదగాలి

### -నాగపద్మజ డిఆర్‌డిఓ

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*

విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఎంతో ఎత్తు ఎదగాలని డిఆర్‌డిఓ నాగ పద్మజ అన్నారు. మంగళవారం జాతీయ సైన్స్‌డే సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలో భౌతిక శాస్త్ర వేత్త సివీ రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు విద్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు ఆకస్మిక తనిఖీలు చేసారు. ఆ పాఠశాలల్లోని వసతుల గురించి బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి వివరించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం మంగళవారం జాతీయ సైన్స్‌డే సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు ఏసిన సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభింఆరు. శాస్త్రవేత్త సివి.రామన్ రామన్ ఎఫెక్ట్‌నీ కనుగొన్నారని, ఆయన పరిశోధన చేసిన అంశాన్ని దృవికరించీనరోజుని జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించారని, ఈ సందర్భంగా ఆయనకు భారత ప్రభుత్వం నోబెల్ పురస్కారం, భారతరత్న అవార్డుని ఇచ్చి సత్కరించిందని, భౌతిక శాస్త్రంలో ఆయన చేసిన పరిశోధనలు, గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఎగ్జిబిట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో టైలర్ డే సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఆల్లికలను పరిశీలించారు. తరువాత పాఠశాల పక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, సైన్స్ టీచర్‌లను ప్రత్యేక అధికారి నాగ పద్మజ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, జోగా నాయక్, ఏంఈఓ గొంది దివాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## పాఠశాలల్లో ఘనంగా సైన్స్‌దినోత్సవం

*గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



మండలంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గూడూరు బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలు, తీగలవేణి పాఠశాల విద్యార్థులు సైన్స్ పరికరాలు, ప్రయోగాలు, సైన్స్ రంగోలి ప్రదర్శించారు. సైన్స్ విశయాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు కూడా నిర్వహించారు. ఈ ఈవెంట్స్‌లో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. సైన్స్‌డే వేడుకల్లో




భాగంగా తొలుత డాక్టర్ సివిరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు ఎ.స్వరూప, పి.కాంతారావు, సిహెచ్ భిక్షపతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గంగారంలో నేడు మెగా వైద్యశిబిరం

*గంగారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త*



పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మార్చి 1న గంగారం నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గంగారం ఎస్ఐ ఉపేందర్ కోరారు. గంగారం మండల కేంద్రంలో ఆరోజు ఉదయం నుండే శిబిరం ప్రారంభం అవుతుందని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. వివిధ వ్యాధులకు సంబంధించి వైద్య నిపుణులు ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్యం అందించడంతో పాటు మందులు కూడా పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ శిబిరానికి తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్ఐ కోరారు.

## జంగాలపల్లిలో సైన్స్ డే ఉత్సవాలు

*ములుగు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :*

మండలంలోని జం గాలపల్లి హైస్కూల్‌లో ప్రధానో పా ధ్యాయులు ఎస్. వీరెందర్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్ సి.వి రామన్ జయంతిని పుర స్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళు లర్పిం చారు. ఈ సందర్భంగా విద్యార్థు లు కొన్ని సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్‌లో మరోసారి తెలంగాణ నెంబర్ వన్

### త్రీస్టార్, ఫోర్ స్టార్ విభాగాల్లో మొదటి మూడింట్లో రెండు స్థానాలు
### స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 అవార్డులను ప్రకటించిన భారత ప్రభుత్వం
### అక్టోబర్- డిసెంబర్ క్వార్టర్ వార్డులో టాప్‌గా నిలిచిన మన రాష్ట్రం

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
స్వచ్ఛ భారత్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు నెలల కోసారి ప్రకటిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డుల్లో మరోసారి తెలంగాణ తన సత్తా చాటింద.ఇ రెండు వేర్వేరు విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో రెండు స్థానాలు దక్కించుకుని దేశంలోనే నెంబర్ వన్‌గా మరోసారి తెలంగాణ తలెత్తుకొని నిలిచింది. స్టార్ త్రీ విభాగంలో తెలంగాణలోని సిద్దిపేట జిల్లా, జగిత్యాల జిల్లాలు దేశంలో మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. మూడో స్థానంలో కేరళ, రాష్ట్రంలోని కొట్టాయం జిల్లా నిలిచింది. అలాగే స్టార్ ఫోర్ విభాగంలో తెలంగాణలో రాజన్న సిరిసిల్ల జిల్లా, 2వ స్థానంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ జిల్లా రాగా, మూడవ స్థానాన్ని తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా దక్కించుకుంది. కాగా గతంలోనూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రకటించే ప్రతి అవార్డుల్లోనూ తెలంగాణ మొదటి మూడు స్థానాల్లో నిలుస్తూనే ఉంది. గ్రామ, మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు వస్తూనే ఉన్నాయి. ఈ అవార్డులు రావడంలో రాష్ట్ర స్థాయిలో కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారుల నుంచి స్థానికంగా గ్రామ సిబ్బంది వరకు



అందరి కృషి ఉందన్నారు. వాళ్లందరినీ మంత్రి అభినందించారు. ఈ నేపథ్యంలో ఈ అవార్డులు వచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభిశృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయా జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలను అభినందించారు. వరంగల్, హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడిన మంత్రి నిధులు ఇవ్వకుండా, అవార్డులు ఇస్తున్న కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. అలాగే పల్లె ప్రగతి వెంట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం కేసిఆర్‌కి వల్లే ఈ అవార్డులు దక్కుతున్నాయని, నిధులు, విదులు ఇచ్చిన స్థానిక సంస్థల బలోపేతానికి పని చేస్తున్న కేసిఆర్‌కి మంత్రి ఎర్రబెల్లి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం అనుసరించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య... ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సీతక్క



**ములుగు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**
సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించి, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళులర్పించినట్లని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ముగింపు వేడకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క, ఐటిడిఏ పీఓ అంకిత్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా ్లడుతూ 18 వ శతాబ్దంలో అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోను ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పనిచేశాడని, 200 సంవత ్సరాలు గడిచిన ఆయను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంతో గొప్పదో అర్ధమవుతుందని ఆయన తెలిపారు. అహింసా మార్గాన్ని అవలింభించాలని, మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని ఆయన సూచించారు. ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారా జాతి అభ్యున్నకి 22 సూత్రాలను అందించారని తెలిపారు. భాష, వేశం, కట్టుబొట్టు మనయొక్క సాంప్రదాయాలు, పద్ధతులు కాపాడుకుంటేనే మనం పలానా ట్రైబల్ ఒక లంబాడీగా గుర్తింపు ఉంటుందని అన్నారు. ఏదైనా మారాలంటే మన నుండే మారాలని, దానికోసం వారు చూపిన మార్గంలో నడవాలని ఆమె తెలిపారు. గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని సీతక్క సూచించారు. ఐటిడిఏ పీఓ అంకిత్ మాట్లాడుతూ భారతదేశంలో చాలా మంది మహాపురుషులు జన్మించారని, స్వామి వివేకానంద, మహారాజ్ అదే కోవలోకి వస్తారని, సంత్ సేవాలాల్ ఆశయాలకనుగుణంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన తెలిపారు. గిరిజన జాతి అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా బంజారా వేశాధారణ బట్టలు కుట్టుకొనుటకు ఒక టైలరింగ్ యూనిట్‌ను మంజూరు చేశారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస ్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలని, మన సంస్కృతిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులై ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో సేవాలాల్ మహరాజ్ భవన నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను గోవింద్ నాయక్ కోరారు. మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ లంబాడీలు ఎంత ఎదిగినా గ్రామాలను విడిచి వెళ్లవద్దని, అప్పుడే తండాలు బాగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రూపురేఖలు మారనున్న జనగామ రైల్వేస్టేషన్

### అధునాతన హంగులతో పునఃనిర్మాణం
### అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్‌లో జనగామకు చోటు
### రైల్వేస్టేషన్‌ను సందర్శించిన డీఆర్ఎం అభయ్‌కుమార్ గుప్తా




**జనగామ, ఫిబ్రవరి 28ప్రభాతవార్త :**
పోరాటాల గడ్డపై ఎంతో పేరుగాంచిన జనగామ రైల్వేస్టేషన్ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. ఇటీవలె కేంద్రప్రభుత్వం విడుదల చేసిన అమృత్ భారత్ రైల్వేస్టేషన్ స్కీమ్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 20స్టేషన్‌లు ఎంపిక చేయబడ్డాయి. ఈ స్కీమ్‌లో జనగామ స్టేషన్‌కు 7వ స్థానం దక్కడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం దక్షిణమధ్య డివిజనల్ రైల్వే మేనేజర్ అభయ్‌కుమార్‌గుప్తా జనగామ రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. ఈ క్రమంలో ఆయన స్టేషన్ పరిసర ప్రాంతాల్లో అధికారులతో కలిసి అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఇందులో ముఖనయంగా తొలిదశలో ఒకటో ప్లాట్‌ఫామ్‌పై నూతన బుకింగ్ కౌంటర్, స్టేషన్ మేనేజర్ కార్యాలయంలోపాటు నూతన పోలీస్‌స్టేషన్, ఎక్స్ లేటర్, నూతన ఫుట్‌వోర్ బ్రిడ్జి, స్టేషన్ బయట గార్డెన్‌తోపాటు లోపలికి బయటకు వెళ్లుదారులకు సంబంధించిన రెండు దారులు ఏర్పాటు చేయనున్నారు. అలాగే రెండవ నెంబర్ ప్లాట్‌ఫామ్‌తోపాటు మూడవ నంబర్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేసి మరో బుకింగ్ కౌంటర్‌తోపాటు గ్రీనరీ, స్టేషన్ భద్రతలకు సంబంధించిన అధునాతన హంగులతో పునఃనిర్మాణం చేపట్టడం జరుగుతుందని రైల్వే అధికారులు తెలిపారు. జనగామకు చేరుకున్న డీఆర్ఎం అభయ్‌కుమార్ గుప్తాకు బీజేపీ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, అజారుద్దీన్, స్టేషన్ మేనేజర్ శ్రీహరి, డిప్యూటీ స్టేషన్ మేనేజర్ సురేష్ స్వాగతం పలికారు. అలాగే దక్షిణమధ్య రైల్వేపోలీస్ కమిషనర్ స్టేషన్ విభాగాలను పరిశీలించి రైల్వేపోలీసులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైల్వే జీఆర్‌పి సుదర్శన్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# 2015లో చేసుకున్న ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఆధార్‌ను నవీకరణ్ (అప్‌డేట్) చేసుకోవలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీసీపీ సీతారాంలతో జిల్లా కలెక్టర్ శివలింగయ్య నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు, పౌర సేవలను పొందాలనుకునేవారు ఆధార్ అప్‌డేట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. వివిధ ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు పొందేందుకు స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్‌కార్డు తీసుకునేందుకు, రేషన్‌కార్డు పొందడం వంటి పలు సేవలు సులభంగా పొందాలంటే ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్దరించుకోవాలని కలెక్టర్ అన్నారు. 18సంవత్సరాల లోపు ఆధార్ నమోదు, నవీకరణలు వందశాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పుట్టిన పిల్లలకు ఆధార్ పొందేలా ఆస్పత్రుల్లోనే చర్యలు చేపడుతున్నట్లు, అన్ని ఆస్పత్రుల్లో ఈ ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి వందశాతం పూర్తి కార్యాచరణ చేయాలన్నారు. 15సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ అప్‌డేట్ చేయడం పూర్తి ఉచితంగా రెండుసార్లు అవకాశం ఉందని, విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ అప్‌డేట్‌కు సంబంధించిన సమాచారం, వివరాల కొరకు టోల్‌ఫ్రీ నంబర్ 1947,లేదా వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎన్ఐసీ రాంప్రసాద్,ఈడీఎం దుర్గారావు,జిల్లా అధికారులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని జయవంతం చేయ్యండి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ఎల్కతుర్తి,ప్రభాతవార్త**
మండలంలోని బావుపెట్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్క్రిప్ట్ రిడింగ్ గ్లాస్‌లు అందుబాటులో ఉన్నాయని ప్రజల్లో మంచి స్పందన ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరికీ కంటి చూపు పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అలాగే మన ఊరు మన బడి కార్యక్రమ వివరాలను ఎంపీడీవో, ఈవో, ఆర్డివోలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సంబందించిన బడె ్జట్ అధికారులను ఏఈలు, డిఈలు నిర్లక్ష్యంగా ఉండకూడదని వాటి పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని పాఠశాలలో వసతులపై పర్యవేక్షణ చేసి పనులు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న,సర్పంచ్ దాట్ల రాముడు, ఎంపీటీసీ ఇంద్ర సేనరెడ్డి, డిఎంహెచ్‌వో సాంబశివరావు,జిల్లా కంట్రోల్ ఆఫీసర్ చొక్కయ్య, సయ్యద్ ఇన్ ఖాదర్ అహ్మద్ క్యాంప్ ఆఫీసర్ వర్ష,ఆప్కోతో మైక్ ఆఫీసర్ రవీందర్‌రెడ్డి,తాహశీల్దార్ రవీందర్‌రెడ్డి, మొహినొద్దిన్, కేకే జూపెద్ద హెల్త్ ఆఫీసర్ ఆప్తోమెట్రిస్ట్ ఎం.శ్వేత, డిఈవో షాహిద్, ల్యాబ్ అసిస్టెంట్ వకుళ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి



**రాయపర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**
రాయపర్తి మండలంలోని గణేష్‌కుంట తండాలో మంగళవారం జరిగిన శ్రీ అంజనేయస్వామి బొడ్రాయి పున: ప్రతిష్ట దుర్గమ్మ పండుగ ఉత్స వాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. తండాలో ఇంటింటికి తిరిగి గ్రామస్తులను పలకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌వరెడ్డి, రైతు బందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, జిల్లా నాయకులు కాంచనపల్లి వనజరాణి, మండల ఉపాధ్యక్షులు ఎండి.నహీం, ఉంద్రాతి సతీష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, మునావత్ సుజాత నర్సింహానాయక్, గారే నర్సయ్య, భూక్య భద్రునాయక్, దీప్లానాయక్, కోదాడ దయాకర్‌రావు, సూదుల దేవేందర్, చిన్నాల వనజ లక్ష్మినారాయణ, లేతాకుల యాదవరెడ్డి, గాదె రవీందర్‌రెడ్డి, గూడెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.